సాక్షి 24|7

జగిత్యాల

బుధవారం 3-1-2018

మెట్‌పల్లి సబ్‌కలెక్టర్ ముషారఫ్ అలీ బదిలీ

- నూతన సబ్ కలెక్టర్‌గా గౌతమ్ పోట్రూ నియామకం..

మెట్‌పల్లి సబ్‌కలెక్టర్ ముషారఫ్ అలీ బదిలీ అయ్యారు. ఆయన జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్‌గా వెళ్తున్నారు. ఆయన స్థానంలో వెకెన్సీలో ఉన్న గౌత్‌మ్ పోట్రూను నియమించారు.

-మెట్‌పల్లి(కోరుట్ల)

-2లో



ముషారఫ్ అలీ



గౌతమ్ పోట్రూ

పారిశ్రామిక కళ



- రైస్‌మిల్లుల హబ్‌గా జిల్లా
- వెల్గటూరు, ధర్మపురిలో 250 ఎకరాలు సేకరణ
- రైస్‌మిల్లుల ఏర్పాటు కోసం అనువైన ప్రాంతం
- మిల్లు కెపాసిటీకి అనుగుణంగా స్థలం కేటాయింపు..
- త్వరలోనే ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అప్పగింత
- అందులో మౌలిక వసతుల కల్పన

- వివరాలు 2లో

జిల్లాకు పారిశ్రామిక కళ రానుంది. ధర్మపురి మండలం దొంతాపూర్, వెల్గటూరు మండలం స్తంభంపల్లిలో 250 ఎకరాల్లో పరిశ్రమల స్థాపనకు స్థలసేకరణ పూర్తయింది. ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు పంపారు. అయితే వీటిలో ఇతర పరిశ్రమల కంటే రైస్‌మిల్లులు ఏర్పాటుచేయాలని అధికార యంత్రాంగం భావిస్తోంది. వ్యవసాయాధారిత జిల్లాగా పేరొందిన జగిత్యాలలో లోటుగా ఉన్న రైస్‌మిల్లుల దృష్ట్యా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుత అవసరాలమేరకు జిల్లాలో వందకు పైనే మిల్లులు ఏర్పాటు కావాల్సి ఉంది. అయితే సేకరించిన స్థలంలో మిల్లుల ఏర్పాటుకు ఎంత మంది ముందుకొస్తారని అధికారులు లెక్కలేసుకుంటున్నారు. -సాక్షి, జగిత్యాల

శరవేగంగా కలెక్టరేట్ పనులు



పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ శరత్

- 25.34ఎకరాల ఎస్సారెస్పీ స్థలం కేటాయింపు..
- రూ.36 కోట్లు మంజూరు
- నిర్మాణంపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ
- కాంట్రాక్టర్‌కు సూచనలు
- ఏడాదిలోపు పూర్తయ్యేలా చర్యలు..

-2లో

జిల్లాలో కలెక్టరేట్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. అన్ని కార్యాలయాలు ఒకే దగ్గర ఉండేలా.. 25 ఎకరాల్లో చేపడుతున్న నిర్మాణాలపై కలెక్టర్ శరత్ ప్రత్యేక దృష్టి సారించారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కాంట్రాక్టర్‌కు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తున్నారు. ఏడాదిలోపు నిర్మాణాలు పూర్తయ్యేలా అవసరమైన చర్యలు చేపడుతున్నారు. -జగిత్యాల

నో చాన్స్



- ‘స్థానిక సంస్థల’ పోటీదారులపై ఈసీ వేటు
- లెక్కలు చెప్పకపోవడంతో నోటీసులు
- ఉమ్మడి కరీంనగర్‌లో 10,379 మందికి అవకాశం లేదు..
- సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు 9,148 మంది
- జెడ్పీటీసీ అభ్యర్థులు 45, ఎంపీటీసీలు 371 మంది..
- అర్బన్ స్థానికసంస్థల అభ్యర్థులు 815
- 2020 వరకు ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆదేశాలు

-2లో

-సాక్షిప్రతినిధి, కరీంనగర్



రైతులతో కలిసి ఆందోళన చేస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

సాగునీటి కోసం
రైతుల ధర్నా

జగిత్యాల మండలం తిప్పన్నపేట, అనంతారం గ్రామాలకు సాగునీరు అందడం లేదంటూ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి రైతులతో కలిసి ఎస్సారెస్పీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

-6లో

శరవేగంగా కలెక్టరేట్ పనులు

జగిత్యాల: జిల్లాల పునర్విభజనలో భాగంగా జగిత్యాల జిల్లా ఏర్పాటైంది. సమీకృత భవన కార్యాలయాల నిర్మాణంకోసం ధరూర్ క్యాంప్‌లో స్థలం సేకరించారు. దీనికి 25.34 ఎకరాల ఎస్సారెస్పీ భూమిని కేటాయించారు. సమీకృత భవన నిర్మాణాలతో పాటు క్యాంప్ కార్యాలయానికి రూ.36 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మొత్తం ఈ భవనం జీ ప్లస్2 నిర్మాణం చేపట్టనున్నారు. 2017 అక్టోబర్ 11న మంత్రి ఈటల రాజేందర్, ఎంపీ కవిత కలెక్టరేట్ పనులకు భూమిపూజ చేశారు. ఇతర జిల్లాలతో పోల్చుకుంటే ఇక్కడ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటి వరకు రూఫ్ లెవల్ వరకు పనులు పూర్తయ్యాయి. కలెక్టర్ శరత్ ప్రత్యేక చొరవ తీసుకొని భవన పనులను నిత్యం పరిశీలిస్తున్నారు. కాంట్రాక్టర్‌కు ఎప్పటికప్పుడూ సలహాలు, సూచనలు అందిస్తున్నారు. వీలైనంత వేగంగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నారు.

42 కార్యాలయాలు ఏర్పాటు..

ఈ సమీకృత భవనంలో మొత్తం 42 కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్వోతోపాటు ఇతర అధికారులకు చెందిన 39 కార్యాలయాలు ఉంటాయి. జనవరిలో మొదటి స్లాబు వేసేలా ఆర్అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పనులను ఆర్అండ్‌బీ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఈ పనులను హైదరాబాద్‌కు చెందిన నవతేజ ఇన్‌స్ట్రక్చర్ కంపెనీ టెండర్ దక్కించుకుంది.

సుందరంగా భవనం..

ప్రతిచోట కలెక్టరేట్ నిర్మాణ భవనాలు ఒకేలా ఉండాలనే ఉద్దేశంతో సమీకృత భవనాలకు నమూనాలు రూపొందించారు. ప్రజలకు ఒకే చోట అన్ని సౌకర్యాలు ఉండేలా కార్యాలయాలు ఏర్పాటుచేయనున్నారు. పార్కింగ్, ఉద్యానవనం ఏర్పాటు చేయనున్నారు. బిల్డింగ్ మరో సంవత్సర కాలంలోనే పూర్తి చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. జగిత్యాల డివిజన్ కేంద్రంగా ఉన్నప్పుడు ఎస్సారెస్పీ క్యాంపులు 200 ఎకరాలకు పైగా భూమి ఉండేది. ప్రస్తుత నూతన జిల్లాలో జగిత్యాలలో అనువైన భూమి ఉండటంతో పాటు సెంటర్ ప్లేస్‌లో ఉండటంతో స్థలం దొరకడం తేలికైంది. దీంతో అధికారులు సైతం వెనువెంటనే ప్రభుత్వానికి భూముల వివరాలు పంపించారు. భూమిపూజ జరగడం, చకచకా భవన పనులు సైతం జరుగుతున్నాయి. ఇవి పూర్తి అయితే జిల్లా కేంద్రానికి కొత్త కళ రానుంది.

పనులు పర్యవేక్షిస్తున్నాం

–శరత్, కలెక్టర్

కలెక్టరేట్ పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. సంవత్సరంలోపు కార్యాలయాలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రభుత్వం ఇచ్చిన నమూనాల ప్రకారం భవనం రూపుదిద్దుకుంటుంది. 42 శాఖలు ఒకే భవనంలో ఉంటాయి. ప్రజలకు అందుబాటులో ఉంటుంది.

పారిశ్రామిక కళ

సాక్షి, జగిత్యాల:

జిల్లాసాగు విస్తీర్ణం 1,22,970 హెక్టార్లు ఉంది. 96,046 హెక్టార్లలో పంట సాగు చేస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా 35,559 హెక్టార్లలో వరి పండిస్తున్నారు. ఎస్సారెస్పీ ఈ జిల్లాకు ప్రధాన సాగు నీటివనరుగా ఉండడం.. భూగర్భజలాలూ భూమి నుంచి 4 మీటర్ల లోతులోనే ఉండడం.. వ్యవసాయబావులు.. బోర్లతో రైతులు వరి సాగు చేస్తున్నారు. ప్రతి సీజన్‌లో 22,22,425 క్వింటాళ్ల వరి దిగుబడి వస్తోంది. రెండు సీజన్లకు కలిపి 45 లక్షల క్వింటాళ్లు రైస్‌మిల్లులకు చేరుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో 19 పారా బాయిల్డ్, 59 సాధారణ రైస్ మిల్లులున్నాయి. ప్రతి సీజన్లో వీటి కెపాసిటీ పది లక్షల టన్నులు మాత్రమే ఉంది. దీంతో ఆ మేరకు ధాన్యమే మన జిల్లాలోని మిల్లులకు చేరుతోంది. మిగిలిన ధాన్యాన్ని అధికారులు పక్క జిల్లాల్లోని మిల్లులకు చేరవేస్తున్నారు. ఈక్రమంలో జిల్లాకు రైస్‌మిల్లుల ఏర్పాటు అనివార్యమైంది.

ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చేతిలో స్థలం

సేకరించిన 250 ఎకరాల భూమిని అధికారులు పరిశ్రమల మౌలిక వసతుల కల్పన సంస్థకు అప్పగించనున్నారు. ఆ సంస్థ గుర్తించిన భూమిలో రోడ్లు వేయడం.. విద్యుత్ స్తంభాలు, లైన్లువేయడం.. నీటి వసతి కల్పించనుంది. భూమిని ప్లాట్లుగా చేసి ప్రభుత్వానికి అప్పగిస్తుంది. ఏర్పాటు చేయనున్న మిల్లును కెపాసిటీని బట్టి అధికారులు దరఖాస్తుదారులకు స్థలం కేటాయిస్తారు. చిన్న మిల్లు అయితే ఐదొందల గజాలు.. పారాబాయిల్డ్ మిల్లు అయితే ఐదెకరాల చొప్పుల స్థలం కేటాయిస్తారు. మిల్లుల ఏర్పాటు విషయంలో కేంద్ర ప్రభుత్వమూ తన వంతుగా సహాయసాకారాలు అందజేయనుంది. అయితే మిల్లు కోసం అభ్యర్థులు టీఎస్ ఐ–పాస్ వెబ్‌సైట్‌లో నేరుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ పద్ధతిలోనే మిల్లుల కేటాయింపు జరుగుతుంది.

మిల్లుల ఏర్పాటుకు అనువు

ప్రస్తుతం జిల్లాలో రైస్‌మిల్లుల ఏర్పాటు అనివార్యం. కలెక్టర్ శరత్ ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇప్పటికే పరిశ్రమల ఏర్పాటుకోసం ధర్మపురి, వెల్గటూ రు జిల్లాల్లో 250ఎకరాల్లో స్థలం గుర్తిం చారు. అక్కడ రైస్‌మిల్లులు ఏర్పాటు చేస్తే జిల్లా రైతులకు వెసులుబాటు ఉంటుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. స్థలాన్ని పరిశ్రమల మౌలిక వసతుల కల్పన సంస్థ అభివృద్ధి చేయనుంది. ఆ తర్వాత దరఖాస్తుదారులకు వారు ఏర్పాటు చేయనున్న మిల్లు సామర్థ్యాన్ని బట్టి స్థలం కేటాయిస్తారు. దరఖాస్తు.. మంజూరు ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది.

–శ్రీనివాస్, జనరల్ మేనేజర్, పరిశ్రమల శాఖ

నో చాన్స్

సాక్షిప్రతినిధి, కరీంనగర్:

ఎన్నికల ఖర్చు లెక్కలు చెప్పని వారిపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. ఫైనల్ నోటీసుల జారీకి మరోసారి తాజాగా జిల్లా కలెక్టర్లు, పంచాయతీ అధికారులకు ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. లెక్కలు చెప్పని వారిని 2020 సంవత్సరం వరకు ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేయకుండా వేటు వేసేలా ఆ ఉత్తర్వులో పేర్కొంది. వేటు పడ్డ వారిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 10,379 మంది ఉన్నారు. ఇందులో ఆరుగురు సిట్టింగ్ సర్పంచ్‌లు ఉండగా, 1,203 మంది పోటీ చేసి ఓడిపోయి లెక్కలు చూపని వారు. వార్డు మెంబర్ల అభ్యర్థులు 9,170 మంది ఉండగా, 949 మంది సిట్టింగ్ వార్డు సభ్యులు ఉన్నారు. జెడ్పీటీసీ అభ్యర్థులు 45, ఎంపీటీసీ అభ్యర్థులు 371 కాగా, కార్పొరేషన్, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో పోటీ చేసిన మరో 815 మంది ఈ జాబితాలో ఉన్నారు. సర్పంచ్‌ల్లో వారికి ఎన్నికల సంఘం నోటీస్‌లు జారీ చేసినా ప్రయోజనం లేకపోవడంతో 2020 నవంబర్ వరకు ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా అనర్హులుగా ప్రకటించింది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న వారి ఆశలు అడియాసలు కావడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే అత్యధికం..

ఉద్యమాల ఖిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎందులోనైనా ఓ ప్రత్యేకతను చాటుకుంటోంది. చివరకు ఎన్నికల్లోనూ తమ తప్పిదాల్లో నంబర్ వన్‌గా నిలిచింది. 2013, 2014లలో జరిగిన రూరల్, అర్బన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన వారు ఇప్పటివరకు ఎన్నికల జమ, ఖర్చుల లెక్కలు చెప్పని వారు 10,379 మంది ఉన్నారు. అందులో ప్రస్తుతం ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్న ఆరుగురు సర్పంచ్‌లతోపాటు 949 మంది వార్డు సభ్యులు ఉన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం గెలుపు ఓటములతో సంబంధం లేకుండా పోటీ చేసిన అభ్యర్థులంతా ఫలితాలు వెలువడిన 40 రోజుల్లో ఎన్నికల ఖర్చుల వివరాలు ఎన్నికల సంఘానికి అందజేయాలి. ఈ విషయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం గతంలో చూసీచూడనట్లు వ్యవహరించినా.. ఈసారి మాత్రం చాలా కఠినంగానే చూస్తోంది. అందులో భాగంగానే గత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి జమ, ఖర్చుల వివరాలు సమర్పించని వారిపై అనర్హత వేటు వేయాలని నిర్ణయించారు. స్థానిక సంస్థలకు చెందిన వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్ అభ్యర్థులు అందులో ఉన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన వారందరికీ ఖర్చుల లెక్కలు సమర్పించాలని అధికారులు నోటీసులు జారీ చేసినా స్పందించకపోవడంతో వారిపై కఠిన చర్యలు చేపట్టారు.

10,379 మంది 2020 వరకు పోటీకి అనర్హులు..

ఎన్నికల ఖర్చుల వివరాలు చెప్పని వారిపై మూడేళ్ల వరకు (2020 నవంబర్ వరకు) ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేశారు. వేటు పడ్డవారిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 10,379 మంది అభ్యర్థులు ఉండగా అందులో ప్రస్తుతం ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్న వారు 955 మంది ఉన్నారు. సర్పంచ్, వార్డు మెంబర్ల అభ్యర్థులతోపాటు 57 జెడ్పీటీసీ స్థానాల నుంచి పోటీ చేసిన 45 మంది, 817 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసిన 371 మందిపైనా అనర్హత వేటు పటింది. అదే విధంగా ఉమ్మడి జిల్లాలోని రెండు కార్పొరేషన్లు సహా మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు నుంచి పోటీ చేసి లెక్కలు చూపని 815 మంది అభ్యర్థులకు నోటీసులు జారీ అయ్యాయి. ఇందులో అత్యధికంగా రామగుండం కార్పొరేషన్‌లో 363 మంది ఉండగా, కరీంనగర్‌లో 132 కాగా హుజూరాబాద్ నగర పంచాయతీలో ఒక్కరే ఉన్నారు. అనర్హత వేటు మిగతా అభ్యర్థులు జగిత్యాల, కోరుట్ల, పెద్దపల్లి, సిరిసిల్ల, వేములవాడ, జమ్మికుంటల నుంచి ఉన్నారు. కాగా అనర్హత వేటు పడిన వారిలో ఆందోళన వ్యక్తమవుతుండగా, సర్పంచ్ అభ్యర్థి రూ.40 వేలు, వార్డు మెంబర్ అభ్యర్థి రూ.6 వేల వరకు.. ఇలా అందరికీ వ్యయాన్ని చూచించినా ఎన్నికల సంఘం.. ఆ లెక్కలు చూపని అభ్యర్థులపై చర్యలకు దిగడం చర్చనీయాంశంగా మారింది.

గ్రామ పంచాయతీలు

ఉమ్మడి జిల్లాలో గ్రామ పంచాయతీల సంఖ్య	1,207
ఏకగ్రీవమై పంచాయతీలు	59
పోలింగ్ జరిగిన గ్రామ పంచాయతీలు	1,148
పోటీ చేసిన అభ్యర్థులు	4,876
లెక్కలు చూపని సర్పంచ్ అభ్యర్థులు	1,209
పోటీకి అనర్హులుగా ఎన్నికల సంఘం నోటీసులు	1,209
సిట్టింగ్ సర్పంచ్‌లు	6
పోటీకి అనర్హత కాలం	20.12.2020 వరకు

వార్డు సభ్యులు

ఉమ్మడి జిల్లాలో గ్రామ వార్డుల సంఖ్య	11,928
ఏకగ్రీవమైన వార్డులు	2,566
పోలింగ్ జరిగిన వార్డుల సంఖ్య	9,362
పోటీ చేసిన అభ్యర్థులు	25,596
లెక్కలు చూపని అభ్యర్థులు	9,170
పోటీకి అనర్హులుగా ఎన్నికల సంఘం నోటీసులు	9,170
సిట్టింగ్ వార్డు సభ్యులు	949
పోటీకి అనర్హత కాలం	20.12.2020 వరకు..

జెడ్పీటీసీలు/ఎంపీటీసీలు

మొత్తం జెడ్పీటీసీల సంఖ్య	57
మొత్తం ఎంపీటీసీల సంఖ్య	817
అనర్హత వేటు పడిన జెడ్పీటీసీ అభ్యర్థులు	45
అనర్హత వేటు పడిన ఎంపీటీసీ అభ్యర్థులు	416

లెక్కలు చూపని వారిపై ఎన్నికల సంఘం చర్యలు

గత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయినప్పటికీ లెక్కలు చెప్పనందుకు పనిష్మంట్ కింద మూడేళ్ల వరకు పోటీ చేసే అర్హత కోల్పోయారు. ఈసీ నియమావళి ప్రకారం ఒక్కో అభ్యర్థి ఎంత ఖర్చు పెట్టా లన్న నిబంధనలు ఉన్నాయి. ఆ మేరకు ఎన్నికల వ్యయాన్ని సమర్పించా లని బాధ్యతను విస్మరించిన వారికి నోటీసులు ఇచ్చిన ఫలితం లేకపోవడంతో ఎన్నికల సంఘం అనర్హత వేటుకు ఆదేశించింది.

– నారాయణరావు, డీపీవో, కరీంనగర్

మెట్‌పల్లి సబ్ కలెక్టర్

ముషారఫ్ అలీ బదిలీ

మెట్‌పల్లి(కోరుట్ల): మెట్‌పల్లి సబ్‌కలెక్టర్ ముషారఫ్ అలీ బదిలీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం 27 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ముషారఫ్ అలీని జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్‌గా బదిలీ చేసింది. ఆయన స్థానంలో ఐఏఎస్ అధికారి గౌతమ్ పోట్రూను నియమించింది. 2015 బ్యాచ్‌కు చెందిన ముషారఫ్ అలీని శిక్షణ పూర్తిచేసుకున్న అనంతరం 2016 డిసెంబర్ 3న తొలి పోస్టింగ్ కింద మెట్‌పల్లి సబ్ కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. బాధ్యతలు తీసుకున్న ప్రారంభంలోనే ఆయన పట్టణంలోని ఓ ఎస్సారెస్పీ స్థలం ఆక్రమణ విషయంలో దూకుడుగా వ్యవహరించడం వివాదానికి దారితీసింది. కాగా... మెట్‌పల్లి సబ్ కలెక్టర్‌తోపాటు ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్‌గా, ఐసీడీఎస్, డీఆర్‌డీఏ తదితర శాఖల జిల్లా ఇన్‌చార్జిగా సమర్థవంతంగా వ్యవహరించి ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. ప్రస్తుతం ముషారఫ్ స్థానంలో వెకెన్సీలో ఉన్న ఆయన బ్యాచ్‌కే చెందిన గౌతమ్ పోట్రూను నియమించారు.

దోషులను శిక్షిస్తాం...

కలెక్టర్ శరత్

మల్లాపూర్(కోరుట్ల): ప్రార్థన మందిరంలో మతగ్రంథాలను తగులబెట్టిన వారిని కఠినంగా శిక్షిస్తామని జిల్లా కలెక్టర్ శరత్ అన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రార్థన మందిరాన్ని ఎస్పీ అనంతశర్మతో కలిసి మంగళవారం సందర్శించారు. ఘటన వివరాలను మతపెద్దలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్నివర్గాల ప్రజలు అన్నదమ్ముళ్లా కలిసి మెలిసి ఉంటారన్నారు. మతగ్రంథాల దగ్ధం ఘటనపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టిసారించారని, నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. వారి వెంట సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ, డీఎస్పీ మల్లారెడ్డి, తహసీల్దార్ రాజేశ్వర్, మతపెద్దలు తదితరులు ఉన్నారు.

ప్రాణం తీసుకున్నారు..

- వేర్వేరు చోట్ల ముగ్గురి ఆత్మహత్య
- అనారోగ్యంతో ఒకరు.. ఆవేదనతో మరొకరు.. భవిష్యత్‌పై బెంగతో ఇంకొకరు..
- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

క్షణికావేశం.. అనారోగ్యం.. మానసిక ఆందోళన.. కుటుంబ పరిస్థితులు.. భవిష్యత్ ఎలా ఉంటుందోననే భయం... ఇలా.. కారణాలు ఏమైనా నిండు జీవితాన్ని అర్ధంతరంగా ముగించారు. ఇద్దరు పిల్లలను వదిలి తల్లి ఓ చోట.. ఎంతో భవిష్యత్ ఉన్న బాలిక మరోచోట.. తల్లిదండ్రుల ఆశలసౌధంగా నిలిచిన కుమారుడు ఇంకో చోట.. మంగళవారం నాడు ప్రాణం తీసుకున్నారు. క్షణికావేశంలో ఈ లోకాన్ని విడిచి కుటుంబ సభ్యులను శోకసంద్రంలో ముంచేశారు.

జీవితంపై విరక్తితో యువకుడి ఆత్మహత్య


శివకుమార్(ఫైల్)


రోదిస్తున్న తల్లి

మానకొండూర్: ఉన్నతచదువులు చదివాడు. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. అందుకోసం కఠోరంగా శ్రమిస్తున్నాడు. ఇంతలో ఏమైందో ఏమోకానీ.. తను చదువుపై శ్రద్ధ పెట్టడం లేదని, ఆరోగ్యం సహకరించడం లేదని తీవ్రమనోవేదనకు గురయ్యాడు. ఆత్మహత్య చేసుకుందామని ఇప్పటికే ఎనిమిదిసార్లు సూసైడ్ నోటు రాసిన ఆ యువకుడు చివరికి చితికి చేరాడు. ఈ హృదయవిదారక ఘటన మంగళవారం మానకొండూర్ మండలం ఖాదర్ గూడెం గ్రామంలో చోటు చేసుకుంది.

గ్రామానికి చెందిన సీత రాజయ్య, రాధమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు శ్రీకాంత్, శివకుమార్(24). శ్రీకాంత్‌కు వివాహం కాగా ప్రస్తుతం ఆర్మీలో చేస్తున్నాడు. రాజయ్య అనారోగ్యంతో రెండేళ్ల క్రితం మృతిచెందాడు.కోడలు పుట్టింటికి వెళ్లింది. ఇంట్లో రాధమ్మ, శివకుమార్ ఉంటున్నారు. టీటీసీ చేసిన శివకుమార్ టెట్‌లో క్వాలిఫై అయ్యి డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్నాడు.

సూసైడ్ నోటు రాసి...

సోమవారం రాత్రి శివకుమార్, తల్లి వేరువేరు గదుల్లో నిద్రించారు. మంగళవారం ఉదయం శివకుమార్‌ను నిద్రలేపడానికి గది తలుపులు తీయగా ఉరేసుకుని కనిపించాడు. రాధమ్మ బోరున విలపించడంతో చుట్టుపక్కల వారు వచ్చిచేరారు. పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఘటనా స్థలంలో సూసైడ్‌నోటును స్వాధీనం చేసుకున్నారు.

భవిష్యత్‌పై భయమేస్తోంది...

శివకుమార్ రాసిన సూసైడ్‌నోటులో... ఇది తన ఎనిమిదో సూసైడ్ నోటని, ఈ సారి చనిపోవడానికి ధైర్యం వచ్చిందని రాశాడు. కొద్ది నెలలుగా ఆరోగ్యం బాగాలేదని, చదువుపై శ్రద్ధ పెట్టడం లేదని, భవిష్యత్‌పై భయం కలిగిందని, తన మరణానంతరం అవయవాలు దానం చేయాలని నోటులో పేర్కొన్నాడు.

అవయవాలు దానం..

శవ పంచనామా నిర్వహించి కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడి కోరిక మేరకు కుటుంబ సభ్యులు అవయవాలను దానం చేశారు. తల్లి రాధమ్మ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.

భర్త వేధింపులతో భార్య..

వీణవంక(హుజూరాబాద్): భర్త వేధింపులు భరించలేక మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన గుంపుల సుమలత(25) కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకుంది. సుమలతకు గుంపుల గట్టయ్య ఆలియాస్ నవీన్‌తో ఎనిమిదేళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. రెండేళ్లుగా గట్టయ్య మద్యానికి అలవాటు పడ్డాడు. నిత్యం తాగొచ్చి భార్యను వేధించేవాడు. సోమవారం కూడా తాగివచ్చి గొడవ చేయడంతో బాధ భరించలేక ఇంట్లో కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. పక్కింటి వారు గమనించి కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మంగళవారం వరంగల్ ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతిచెందింది. మృతురాలి సోదరి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు.

అనారోగ్యంతో బాలిక..


అనుష మృతదేహం

రామడుగు(చొప్పదండి): రామడుగులో కడుపు నొప్పి భరించలేక బాలిక ఆత్మహత్య చేసుకుంది. గ్రామానికి చెందిన ఈరెళ్ల అనూష (15) కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడుతోంది. ఎన్ని ఆస్పత్రుల్లో వైద్యం చేయించినా వ్యాధి నయంకాలేదు. ప్రస్తుతం స్థానిక మోడల్ స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతోంది. పాఠశాలకు ఎందుకు వెళ్లడం లేదని సోమవారం సాయంత్రం అనూషను తన సోదరి మందలించింది. దీంతో బిల్డింగ్‌పైకి వెళ్లి పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతిచెందింది. మృతురాలి తండ్రి బీరయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కేటుగాడి కోసం వేట



బ్యాంకులో వేసిన ఫేక్‌చెక్కు


హైదరాబాద్‌లో చెల్లని చెక్కు కేసులో అరెస్టు అయ్యింది వీరే..

- జమ్మికుంట వ్యాపారి యాంసాని సురేశ్‌కోసం పోలీసుల గాలింపు
- రూ. 8 కోట్లు కాజేసేందుకు యత్నం
- 8 మందితో కలిసి జమ్మికుంటలో స్కెచ్
- హైదరాబాద్ ఐసీఐసీఐ బ్యాంకులో అమలు
- చెల్లని చెక్కుతో మోసం చేద్దామని..
- అడ్డంగా దొరికిన నలుగురు
- పరారీలో మరో నలుగురు..

జమ్మికుంట(హుజూరాబాద్): జమ్మికుంటకు చెందిన అడ్తి వ్యాపారి యంసాని సురేశ్‌కోసం హైదరాబాద్ పోలీసులు గాలిస్తున్నారు. హబ్సిగూడ ఐసీఐసీఐ బ్యాంకులో చెల్లని చెక్కు ఇచ్చి రూ.8 కోట్లు కాజేసేందుకు ఓ ముఠా యత్నించగా పోలీసులకు అడ్డంగా చిక్కారు. వారిని విచారించగా సురేశ్ ఇందులో సూత్రధారిగా వారు పేర్కొన్నారు. దీంతో హబ్సిగూడ పోలీసులు జమ్మికుంట పట్టణంలో సురేశ్ కోసం ఆరా తీస్తున్నారు.

అసలు ఏం జరిగింది..?

జమ్మికుంటకు చెందిన యంసాని సురేశ్, శ్రావణ్ కుమార్, సంపత్‌కుమార్, శ్యాంసుందర్ మరో నలుగురితో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. అడ్డదారిలో డబ్బు సంపాదించాలని పథకం పన్నారు. బెంగళూరుకు చెందిన ఓ పేరున్న కంపెనీ పేరిట రూ.8 కోట్లతో చెక్కు(710199)నంబర్‌తో తయారు చేశారు. దానిని తన ఖాతాలోకి బదిలీ చేసుకునేందుకు శ్యాంసుందర్ మరో ఇద్దరితో కలిసి డిసెంబర్ 28న హైదరాబాద్‌లోని ఐసీఐసీఐ బ్యాంకుకు వెళాడు. చెక్కును బ్యాంకులో వేశాడు. పరిశీలించిన బ్యాంకు మేనేజర్ అనుమానంతో దానిపై ఉన్న బెంగళూరు కంపెనీకి ఫోన్ చేశాడు. చెక్కుపై ఉన్న రూ.8 కోట్లను గురించి ఆరా తీశాడు. ఆ చెక్కు తాము ఇవ్వలేదని వెల్లడి కావడంతో పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసుల అక్కడికి చేరుకుని ముగ్గురిని వారిని అరెస్టు చేశారు. విచారించగా జమ్మికుంటకు చెందిన యాంసాని సురేశ్ చెక్కు ఇచ్చినట్లు చెప్పారు. ఈ కేసులో మొత్తంగా నలుగురిని పట్టుకున్న పోలీసులు డిసెంబర్ 31న కోర్టుకు అప్పగించారు.

ఎవరీ సురేశ్..?

జమ్మికుంటకు చెందిన సురేశ్ ఆడ్తి, రైస్‌మిల్లు, కాటన్‌మిల్లుల్లో భాగస్వామ్య వ్యాపారం చేసేవాడు. నష్టాలు రావడంతో ఏడాదిగా వ్యాపారాలకు దూరంగా ఉంటున్నాడు. అప్పులు కోట్లలో పెరిగిపోవడంతో అడ్డదారిలో డబ్బు సంపాదించాలని ఆలోచన చేశాడు. ఇందులో మరో వ్యక్తి అయిన శ్రావణ్ కుమార్ సైతం గతంలో కాటన్ వ్యాపారాలు చేసి దివాళా తీశాడు. శ్యాంసుందర్, సంపత్ సురేశ్‌కు బంధువులవుతారని సమాచారం. వీరు సైతం రైస్‌మిల్ వ్యాపారంతో నష్టపోయినట్లు జమ్మికుంటలో చర్చ జరుగుతోంది.

జమ్మికుంటలో స్కెచ్..!

వీరు పన్నిన చెక్కుపన్నాగంలో సఫలమైతే తలో రూ.కోటి పంచుకునేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు పోలీసుల విచారణ తేలింది. ఇందుకోసం జమ్మికుంటలోని ఓ రైస్‌మిల్‌లో సమావేశమైనట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా రూ. 8 కోట్లకు టోకరా వేసిన వారిలో జమ్మికుంట వ్యాపారులే కీలకం కావడం జమ్మికుంట పట్టణంలో సంచలనం సృష్టిస్తోంది.

తరగతి గదిలో ఆగిన అధ్యాపకుడి గుండె

- గుండెపోటుతో ప్రైవేట్ లెక్చరర్ మృతి
- కన్నీటి పర్యాంతమైన విద్యార్థులు


మృతుడు కుమార్

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ఓ ప్రైవేట్ కాలేజీలో పనిచేసే అధ్యాపకుడి గుండె తరగతి గదిలోనే ఆగిపోయింది. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లి శివారులోని రాచర్ల జూనియర్ కళాశాలలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. చిగురుమామిడి మండలం సుందరగిరికి చెందిన వంతడ్పుల కొమురయ్య ఉరఫ్ కుమార్(48) స్థానిక రాచర్ల జూనియర్ కళాశాలలో కామర్స్ లెక్చరర్‌గా చేస్తున్నారు. రోజూలాగే మంగళవారం విద్యాబోధన చేశారు. సాయంత్రం విద్యార్థులు వెళ్లిపోగా కాసేపు తరగతి గదిలోని కుర్చీలోనే కూర్చున్నారు. కుమార్ ఎంతకీ బయటకు రాకపోవడంతో సహచర అధ్యాపకులు తరగతి గదికి వెళ్లారు. కుమార్‌ను తట్టి లేపేందుకు యత్నించగా కుప్పకూలాడు. వెంటనే ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే గుండెపోటుకు గురై చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. కుమార్ మృతి చెందినట్లు తెలుసుకున్న కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు కన్నీటిపర్యంతమయ్యారు. మృతుడికి భార్య సురోమణి, కూతురు హర్షిణి ఉన్నారు.

బాలికపై అత్యాచారం

- సెల్‌ఫోన్లో వీడియో చిత్రీకరించి సోషల్‌మీడియాలో పోస్టు
- నెలరోజుల తర్వాత ఠాణాలో బాధితురాలి ఫిర్యాదు
- పోలీసుల విచారణ

సుల్తానాబాద్(పెద్దపల్లి): పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మార్కండేయకాలనీకి చెందిన 16 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి సెల్‌ఫోన్‌లో వీడియో చిత్రీకరిం సోషల్ మీడియాలో పోస్టు చేశాడో ప్రబుద్ధుడు. ఎస్సై దేవేందర్ కథనం... నెల రోజుల క్రితం కనుకుల ప్రాంతంలో కట్టెలు ఏరేందుకు వెళ్లిన బాలికకు మండలంలోని కదంబాపూర్‌కు చెందిన బండి శ్రీనివాస్, పెద్ది నగేశ్ కూల్‌డ్రింక్స్‌లో మత్తు మందు కలిపి ఇచ్చారు. అనంతరం అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ చిత్రాలను సెల్‌ఫోన్లో చిత్రీకరించారు. అనంతరం సోషల్ మీడియాలో పోస్టుచేశారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

కరీంనగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం

30.5°/13.3°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర

సాక్షి TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3




హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం, గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– 05 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	– 20 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	– ఖాళీ లేవు
సేవలు	
సహస్ర దీపాలంకరణ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు
బుధవారం ప్రత్యేక సేవ	– సహస్రకలశాభిషేకం



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి సన్నిధిలో మంగళవారం భక్తుల రద్దీ కొనసాగింది. రాత్రి 7 గంటలకు అందిన సమాచారం ప్రకారం గదుల వివరాలు..

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	05	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	23	750
నందీశ్వర సాధారణ	31	350
రాజేశ్వరపురం ఏసీ	03	750
రాజేశ్వరపురం సాధారణ	09	350
లక్ష్మీగణపతి	38	250
పార్వతీపురం స్పెషల్	19	500
పార్వతీపురం సాధారణ	18	200
శివపురం	42	150
శంకరపురం	51	50

పులిహోర, లడ్డూ, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.

– వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	120	బోన్‌లెస్	:	350
చికెన్	:	150	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	170			

- కరీంనగర్



Padi-Panta

పాల దిగుబడిపై 'గాలికుంటు' ప్రభావం

- నివారణకు టీకాలు వేయించాలి
- జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ రాజన్న

పెద్దపల్లిరూరల్: పాడి, పశుసంపదకు నష్టం కలిగించే వ్యాధుల్లో గాలికుంటు రోగం ఒకటి. దేశవాళి పశువుల్లో కంటే, సంకరజాతి పశువుల్లో ఈ వ్యాధి మరింత తీవ్రంగా ఉంటుందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రాజన్న తెలిపారు. అత్యంత సూక్ష్మ జీవుల వలన వచ్చే ఈ వ్యాధి పశువుల్లో మరింత తీవ్రంగా వుంటుందని, ఈ వ్యాధి వల్ల పశువులకు ప్రాణహాని అంతగా లేకపోయినా, పాల దిగుబడి సగ భాగానికి తగ్గి, ఆర్థికంగా చాలా నష్టం జరుగుతోందన్నారు. పశువుల పునరుత్పత్తి సామర్థ్యం తగ్గడంతో పాటు గర్భస్రావానికి గురయ్యే అవకాశాలుంటాయన్నారు. చలికాలంతో పాటు, మార్చి, ఏప్రిల్ మాసాల్లో, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఈ వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇందుకోసం పెద్దపల్లి జిల్లాలో ఉచితంగా గాలికుంటువ్యాధి నిరోధక టీకాలు పశు వైద్య సిబ్బంది ఊరూరా వేస్తున్నారని పేర్కొన్నారు. జనవరి 13వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



డాక్టర్ రాజన్న

వ్యాధి లక్షణాలు

గాలికుంటు వ్యాధి సోకిన పశువులు మేత తినలేవు. 10డీఎఫ్ వరకు జ్వరం ఉంటుంది. చొంగ కారుస్తాయి. నోటిలో, గిట్టల మధ్య పుళ్ళు ఏర్పడతాయి. కాబట్టి పశువులు మేత తినలేవు, నడవలేవు. నీరసించిపోతాయి. వ్యాధి గురైన పశువుల పాలు తాగిన దూడలు చనిపోయే అవకాశం వుంటుంది. గిట్టలలో పుండ్ల వలన ఎడ్లు వ్యవసాయ పనులు చేయలేవు.

వ్యాధి నివారణ

అన్నింటికంటే ముందు జబ్బు పడ్డ పశువులను వేరు చేయాలి. వ్యాధి సోకిన పశువుల పాలను దూడలు తాగకుండా చూడాలి. నోటిని, గిట్టలను పొటాషియం పెర్మాంగనేట్ ద్రావణంతో రోజుకి రెండుసార్లు కడగాలి. ఆ తర్వాత బోరో గ్లిసరిస్ వంటి పేస్ట్‌ను పొక్కులపై రాయాలి. ఈగలు వాలి, పురుగులు పట్టకుండా వేప నూనె రాయాలి. మేత తినలేవు కాబట్టి అంబలి లేదా గంజిలాంటి మెత్తని ఆహారం ఇవ్వాలి. వ్యాధి సోకిన పశువులు తినగా మిగిలిన గడ్డి, వేసిన పేడ, మూత్రాలను వెంటవెంటనే తొలగించి పరిసరాలు శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలి. క్రిమిసంహారకాలతో కడగాలి. చనిపోయిన పశువులను సున్నపు గోతిలో పాతిపెట్టాలి. పశుసంవర్ధక శాఖ అధికారులు సూచించిన విధంగా, కాలానుగుణంగా వ్యాధి నివారణ టీకాలు తప్పక వేయించాలి.



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
140	170

భవిష్యం

మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.



మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.

కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..
జగిత్యాల : 97053 46639
జగిత్యాల రూరల్ : 96034 62574
జగిత్యాలజోన్/అగ్రికల్చర్ : 97053 46640
జగిత్యాలటౌన్ : 96767 63659
సారంగాపూర్ : 94901 83613
రాయికల్ : 94400 78781
మేడిపల్లి : 97053 46649
బీర్‌పూర్ : 81795 58285



వందశాతం లక్ష్యంగా..

- విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- ప్రైవేటుకు దీటుగా బోధన
- పాఠశాలలకు ఇన్‌చార్జీల నియామకం

సారంగాపూర్: రానున్న పదోతరగతి పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించ డానికి ప్రభుత్వ అధికారులు, ప్రయత్నాలు చేపట్టారు. కలెక్టర్ శరత్ ప్రత్యేక చొరవ తీసుకుని, రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు అధికారులను సమాయత్తం చేస్తున్నారు. వందశాతం ఫలితాలు రావడానికి ప్రభుత్వ పాఠశాలలకు ఎలాంటి సాయమైన అందిస్తామని కలెక్టర్ ప్రకటించారు. దీనికి తగిన విధంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో వందశాతం సాధించడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు.సారంగాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంతో పాటు, అర్పపల్లి, కోనాపూర్, రేచపల్లి, రంగపేట గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతున్నారు.



కోనాపూర్‌లో తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు, అధికారుల సమావేశం

ప్రతి రోజూ ఉపాధ్యాయుల ఫోన్

విద్యార్థులు ఉదయం ఐదు గంటలకే నిద్ర లేవాలి. గంట పాటు పుస్తకం పట్టాలి. దీని కోసం తల్లితండ్రులు మాత్రమే వారిని నిద్రలేపడం కాదు. పాఠశాలల్లో తమకు రోజు పాఠాలు బోధించే ఉపాధ్యాయులు ప్రతి రోజు ఉదయం విద్యార్థుల ఇళ్లకు ఫోన్ చేసి, విద్యార్థులను చదివేలా చేస్తున్నారు. పాఠశాలల్లోని విద్యార్థులను పాఠశాలలోని ఒక ఉపాధ్యాయుడు దత్తగా తీసుకుని, విద్యార్థిపై సదరు ఉపాధ్యాయుడు దగ్గరుండి పరిశీలిస్తున్నారు. ఉపాధ్యాయులు తల్లితండ్రుల నుండి వివరాలు సేకరించి, దానికి అనుగుణంగా విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. విద్యార్థుల తల్లితండ్రులతో నిర్వహించిన సమావేశాల్లో ఉపాధ్యాయులతో పాటు, మండల అధికారులు పాల్గొని విద్యార్థుల ప్రగతిని తెలుసుకుంటున్నారు.

వందశాతం ఫలితాలు

గత సంవత్సరం అర్పపల్లి, రంగపేట,రేచపల్లి, సారంగాపూర్ కస్తూర్బా బాలికల విద్యాలయం వందశాతం ఫలితాలు వచ్చాయి. సారంగాపూర్ 94, కోనాపూర్ 96 శాతం ఫలితాలు వచ్చాయి. ఈ సంవత్సరం అన్ని పాఠశాలల్లో వందశాతం ఫలితాలు సాధించేదిశగా ముందుకు సాగుతున్నారు.

టీచర్ల ప్రోత్సాహంతో 10 జీపీఏ సాధిస్తా..



ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానంలో నాకు 10 జీపీఏ సాధించాలని చెబుతున్నారు. దీనికి తగిన విధంగా కష్టపడుతున్నా. ఉదయం 5 గంటలకే చదవడానికి పాఠశాల నుంచి సార్లు ఫోన్ చేస్తున్నారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో రానున్న పరీక్ష ఫలితాల్లో 10 జీపీఏ సాధిస్తాననే నమ్మకం ఉంది. – బొల్లెద్ద వంశీ, రేచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

వందశాతం ఫలితాల సాధన కోసం కృషి



మండలంలోని అన్ని పాఠశాలల్లో వందశాతం ఫలితాలు సాధించడానికి కృషిచేస్తున్నాం. సిలబస్ పూర్తి అయి చాల పాఠశాలల్లో రివిజన్ చేస్తున్నారు. విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అందరి సహకారంతో మండలాన్ని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఉంచుతాం. – కాంతయ్య, ఎంఈవో



జిల్లా కేంద్రంలోని ఖిలాగడ్డ ప్రాంతంలో ఖిల్లా చుట్టూ ఉన్న కందకం ప్రమాదకరంగా మారింది. దీనికి ఎలాంటి రక్షణ కవచాలు లేకుండా రోడ్డును ఆనుకొని ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి. – ప్రకాశ్, జగిత్యాల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346639

న్యూస్ బాక్స్

జగిత్యాల టౌన్ ఎస్సైగా రాజయ్య

జగిత్యాల క్రైం: జగిత్యాల పట్టణ టౌన్ ఎస్సైగా శీలం రాజయ్య బాధ్యతలు స్వీకరించారు. మెట్‌పల్లి ఎస్సైగా పనిచేస్తున్న రాజయ్యకు పట్టణ ఎస్సైగా జిల్లా ఎస్పీ బదిలీ ఉత్తర్వులు జారీ చేయడంతో మంగళవారం సాయంత్రం పట్టణ ఎస్సైగా శీలం రాజయ్య బాధ్యతలు స్వీకరించారు.

రైతుల సంక్షేమం కోసం కృషి

జగిత్యాలరూరల్: తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ బాసటగా నిలుస్తున్నారని జగిత్యాల జెడ్పీటీసీ పెండెం నాగలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం సీఎం కృషి చేస్తున్నారని, రైతాంగాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారని, అలాగే రైతులందరికీ ఎకరానికి రూ.4 వేల పెట్టుబడి సాయం, సబ్సిడీ పనిముట్లు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, పెండెం రాములు పాల్గొన్నారు.

'దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి'

జగిత్యాల టౌన్: పూనేలో కోరేగావ్‌లో దళితులపై దాడి చేసిన దుండగులను అరెస్టు చేయాలని కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బహుజనులపై, దళిత వ్యతిరేక శక్తులు, మతోన్మాదులు దాడి చేయడం హేయమైన చర్య అని, దళిత, అంబేద్కర్ వాదులపై దాడులు పెరుగుతున్నాయని ఆరోపించారు. ఎట్టె రాజేందర్, గుగ్గిళ్ల రవీందర్, విజయానంద్, హనుమాండ్లు పాల్గొన్నారు.

'సమతా సైనిక్‌దళ్ వాహనాలపై దాడి అమానుషం'

జగిత్యాల టౌన్: పూణేలోని కోరేగాంలో విజయోత్సవ దివస్‌కు వెళ్లిన సమతా సైనిక్ దళ్ వాహనాలపై దాడి అమానుషమని ఆల్‌ఇండియా అంబేద్కర్ యువజన సంఘ జాతీయ కార్యదర్శి ముద్దం ప్రకాశ్ అన్నారు. దేశంలోని అందరూ భరతమాత బిడ్డలేనని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు పాల్పడటం నేర మన్నారు. దళిత నాయకులందరూ ఖండించాలని కోరారు. నాయకులు లక్ష్మి నారాయణ, ప్రవీణ్‌కుమార్, జాన్సన్, విజయ్, వెంకటరమణ, కమలాకర్ పాల్గొన్నారు.

'సిటిజన్ బడ్డీయాప్'తో సమస్యలు పరిష్కారం

జగిత్యాల: పట్టణంలోని వార్డుల్లో సమస్యలుంటే జగిత్యాల సిటిజన్ బడ్డీయాప్ నుంచి తెలియజేయాలని, వెంటనే పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా 6వ వార్డులో చెత్తపడేసే స్థలంలో మరలా చెత్త వేయకుండా ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛసర్వేక్షణ్ 2018 లక్ష్యంలో భాగంగా ప్రతి ఒక్కరు ఇంట్లో మరుగుదొడ్లు నిర్మించుకుని ఉపయోగించుకోవాలన్నారు. పట్టణంలోని ఇళ్ల యజమానులు హోటళ్లు, వ్యాపార సముదాయాలు, స్కూళ్లు, కాలేజీలు, కళ్యాణమండపాల వారు బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సంపత్‌కుమార్, కౌన్సిలర్లు వొల్లం లక్ష్మి, కొండ విజయలక్ష్మి, బండారి వాణి, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



వీధులు శుభ్రం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

హస్నాబాద్‌లో ఉచిత వైద్య శిబిరం

జగిత్యాల రూరల్: జగిత్యాల మండలం హస్నాబాద్‌లో టీఆర్‌ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో మ్యాక్స్‌క్యూర్ హాస్పిటల్ సౌజన్యంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల గంగవ్వ, టీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు అజీత్‌రావు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

చెత్తరిక్షాలు వాడకంలోకి తీసుకురావాలి



జగిత్యాల రూరల్:గ్రామపంచాయతీలకు గతేడాది ప్రభుత్వం ఇచ్చిన చెత్త తరలింపు రిక్షాలను వాడకంలోకి తీసుకురావాలి. కానీ ఆ రిక్షాలు వినియోగంలో లేకపోవడంతో తుప్పుపట్టిపోతున్నాయి. రిక్షాలు వాడకంలో లేకపోవడంతో పాడవుతున్నాయి. అధికారులు స్పందించి గ్రామాల్లో చెత్త రిక్షాలను వినియోగంలోకి తేవాలి. – ధర్మయ్య, తిమ్మాపూర్

ఆమె కళ్లు సజీవం!

- మరణించినా మరో ఇద్దరికి చూపు
- నేత్రాలు దానం చేసిన ఆదర్శ కుటుంబం


అనవేని వరలక్ష్మి(ఫైల్)

కోల్‌సిటీ(రామగుండం): ఆమె చూపు సజీవం... మరణించినా ఈ లోకాన్ని చూస్తుంది. ఇద్దరు అంధులకు చూపునిచ్చింది. మరణించిన ఓ మహిళ నేత్రాలను సమాజహితం కోసం.. గోదావరిఖనిలో ఆమె కుటుంబ సభ్యులు ఐ బ్యాంక్‌కు దానం చేసి ఆదర్శంగా నిలిచారు. గోదావరిఖని శివాజీనగర్‌కు చెందిన అనవేని కనకయ్య, సింగరేణి సంస్థ ఆర్జీ–1 పరిధిలోని 2ఏ గనిలో జనరల్ మజ్దూర్‌గా పని చేస్తున్నాడు. ఆయన భార్య అనవేని వరలక్ష్మి (55) మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. కనకయ్య అల్లుడు దబ్బెట శంకర్, కూతురు కవిత సూచనల మేరకు వరలక్ష్మి నేత్రాలను, స్థానిక సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాసన్ ఐ బ్యాంక్‌కు దానం చేశారు. ఈ మేరకు కరీంనగర్‌లోని వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ కిరణ్ స్వయంగా గోదావరిఖనికి వచ్చి వరలక్ష్మి నేత్రాలు సేకరించారు. నేత్రాలు హైదరాబాద్‌లోని వాసన్ ఐ బ్యాంక్‌కు పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన వరలక్ష్మి ధన్యజీవని సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రవణ్‌కుమార్, ప్రతినిధులు లింగమూర్తి, కై లాసం, రాజమౌళి, కె.ఎస్.వాసు కొనియాడారు. వారి అకాల మరణానికి చింతిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. నేత్రదాత భర్త కనకయ్య, కూతురు కవిత, అల్లుడు దబ్బెట శంకర్‌తోపాటు సహకరించిన బంధువులను వారితోపాటు సింగరేణి సంస్థ ఆర్జీ–1 2వ, 2ఏ గని ఏజీఎం సాంబయ్య, మేనేజర్ మల్లయ్య, వెల్ఫేర్ ఆఫీసర్ కిరణ్‌కుమార్ అభినందించారు.

నిరంతర విద్యుత్ సరఫరా సక్సెస్

- కస్టమర్ చార్జీలు చెల్లించి సహకరించండి • ఆటోస్టార్టర్లు స్వచ్ఛందంగా తొలగించండి • కరీంనగర్ సర్కిల్ ఎస్‌ఈ కె.మాధవరావు


శుభాకాంక్షలు తెలుపుతున్న సంఘాల నాయకులు


కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎస్‌ఈ మాధవరావు, ఉద్యోగులు

కొత్తపల్లి(కరీంనగర్): ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా సక్సెస్ అయిందని టీఎస్ఎన్‌పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ ఎస్‌ఈ కె.మాధవరావు వెల్లడించారు. కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి జనవరి1 అర్ధరాత్రి వరకు టీఎస్ఎన్‌పీడీసీఎల్ వరంగల్ కంపెనీ పరిధిలోని కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్ పరిధిలో 3,300 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరగగా, ఉదయం 9.30 గంటల ప్రాంతంలో 2935 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగిందని చెప్పారు. ఇందులో కరీంనగర్ జిల్లాలో అత్యధికంగా 974 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగినట్లు వివరించారు. గత ఖరీఫ్‌సాగులో 24 గంటలు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయడం వల్ల ఎలాంటి సమస్యలు తలెత్తలేదన్నారు. గతంలో 9గంటల విద్యుత్ సరఫరా సందర్భంగా ఒకరోజు 9.46 మిలియన్ యూనిట్లు వినియోగించగా, ప్రస్తుత 24 గంటల సమయంలో 14.564 మిలియన్ యూనిట్లకు విద్యుత్ వినియోగం పెరిగిందని తెలిపారు. వ్యవసాయ పంప్‌సెట్ల కస్టమర్ చార్జీలకు సంబంధించి రూ.29.54 కోట్ల బకాయిలున్నాయని తెలిపారు. ఈ ఏడాది రూ.10.70 కోట్ల బకాయిల్లో రూ.6.74 కోట్లు వసూలైనట్లు చెప్పారు. రైతులు కస్టమర్ చార్జీలు చెల్లించి సహకరించాలని కోరారు. అదే విధంగా ఆటోమేటిక్ స్టార్టర్లను రైతులే స్వచ్ఛందంగా తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్‌ఈకి కృతజ్ఞతలు

నూతన సంవత్సర కానుకగా విద్యుత్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇంక్రిమెంట్‌ను ప్రకటించడాన్ని హర్షిస్తూ పలు విద్యుత్ కార్మిక సంఘాల నాయకులు ఎస్‌ఈ మాధవరావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. టిఆర్‌వీకెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాష్, నాయకులు ఎస్.మునీందర్, ఎస్.మోహన్‌రెడ్డి, బి.శ్రీనివాస్, ఎస్.రాజలింగం, ఎ.ప్రకాష్, ఎస్కే మీర్జాన్, టీఎస్ఈఈయూ–327 అధ్యక్ష, కార్యదర్శులు విజయ్‌కుమార్, శ్రీనివాస్, టీఎస్‌యూఈఈయూ (సీఐటీయూ) నాయకులు జి.రాందాస్ నాయక్, బి.గజంలాల్, ఎం.మల్లయ్య, శ్రీకాంత్ సురభి, ఆరెండబాబు, రమణ, ప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కొత్తపల్లి(కరీంనగర్): వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌తో పాటు నూతన సంవత్సర కానుకగా విద్యుత్ సంస్థలోని ఉద్యోగులందరికి ఒక ప్రత్యేక ఇంక్రిమెంట్‌ను ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో కరీంనగర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కరీంనగర్ సర్కిల్ ఎస్‌ఈ కె.మాధవ రావు మాట్లాడుతూ తెలంగాణ వస్తే అంధకారం అవుతుందన్న అసత్యాలను తిప్పికొడుతూ ఆరు నెలల్లోనే విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాష్ మాట్లాడుతూ ఉద్యోగులందరికీ మెరుగైన పీఆర్‌సీ వచ్చేలా కృషి చేస్తామని, ఆర్టిజన్ ఉద్యోగులందరికీ పేస్కేల్, కాంట్రాక్టు ఉద్యోగులందరిని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వానికి విన్నవిస్తామని ప్రకటించారు. డీఈ ఈశ్వరప్రసాద్, ఏడీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఏఓ శ్రీనివాస్‌తోపాటు టివీఆర్‌కెఎస్ నాయకులు ఎస్.మునీందర్, ఎస్.మోహన్‌రెడ్డి, బి.శ్రీనివాస్, ఎస్.రాజలింగం, ఎ.ప్రకాష్, ఎస్కే మీర్జాన్, ఎస్.లక్ష్మీనారాయణ, జి.సంజీవ్‌కుమార్, కె.తిరుపతి, బి.మారుతి పాల్గొన్నారు.

సాగునీటి కోసం రైతుల ధర్నా

- రెండు గంటలపాటు ధర్నాలో కూర్చున్న ఎమ్మెల్యే • అధికారుల హామీతో విరమణ


తిప్పన్నపేటలో ఎస్సారెస్పీ అధికారులకు దండం పెట్టి మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

జగిత్యాలరూరల్: మండలంలోని తిప్పన్నపేట, అనంతారం గ్రామ రైతులకు సాగునీరు అందడం లేదని నిరసిస్తూ జగిత్యాల ఎస్సారెస్పీ కార్యాలయం ముందు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో పాటు రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పీనుంచి నాలుగు రోజులుగా నీరు వస్తున్నా దిగువ రైతులకు అందడం లేదని, అంతర్గాం శివారులోని ఎస్కేప్ కొద్దిమేర ఎత్తితే అందుతుందని చెప్పారు. స్పందించిన అధికారులు వెంటనే సాగునీరు అందేలా చర్యలు చేపడతామని, తిప్పన్నపేట గ్రామానికి వెళ్లే రైతులకు ప్రత్యామ్నాయ చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. అనంతరం ఎమ్మెల్యే, ఎస్సారెస్పీ అధికారులు తిప్పన్నపేట గ్రామానికి వెళ్లి ఎస్సారెస్పీ కాలువను పరిశీలించారు. మండల ఉపాధ్యక్షుడు గంగం మహేశ్, గర్వందుల నరేశ్‌గౌడ్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్యం అమ్మకాలపైనే దృష్టి పెట్టిన ఎక్సైజ్ శాఖ

జగిత్యాలరూరల్: తెలంగాణ రాష్ట్రంలో మద్యం అమ్మకాలతో రూ.50 వేల కోట్ల మేరకు సాధారణ, పేద ప్రజలపై భారం పడుతోందని సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని జాబితాపూర్ గ్రామంలో మంగళవారం మాట్లాడారు. తెలంగాణ ఏర్పడ్డాక ఎక్సైజ్ శాఖ ఎక్కువగా మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తోందన్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు నడుస్తుండటంతో గీత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారన్నారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మద్యం అమ్మకాలు రూ.8వేల కోట్లు ఉండగా.. ప్రస్తుతం రూ.20వేల కోట్ల ఆదాయం వస్తోందని చెప్పారు. పన్ను రూపంలో రూ.20 వేల కోట్లు, రూ.10 వేల కోట్లు మద్యం వ్యాపారులు అమ్మకాలతో లాభాలు ఆర్జిస్తున్నారన్నారు. మద్యం, పెట్రోలియం జీఎస్టీ పరిధిలోకి రాలేవన్నారు. ఆదాయం ప్రధానంగా చూడకుండా ప్రభుత్వం జీఎస్టీని అమలు చేసి పన్నుల భారం తగ్గించాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

అల్గునూర్(మానకొండూర్): తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో హాస్టల్‌లో ఉండే అభ్యర్థులకు భోజనం సమకూర్చేందుకు క్యాటరర్స్ నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంగణం మేనేజర్ సబిత తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈనెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 7660022509, 9866710702 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

సర్టిఫికెట్ కోర్సుకు..

టవర్‌సర్కిల్(కరీంనగర్): ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్టిఫికెట్ కోర్సు ఇన్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ బ్యాచ్ ప్రవేశాలకు ఈనెల 18వరకు దరఖాస్తులు చేసుకోవచ్చునని కళాశాల ప్రిన్సిపాల్ పి.నితిన్, కోర్స్ సమన్వయకర్త జి.కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పాసైన విద్యార్థులు అర్హులని, డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎంట్రెన్స్ ద్వారా అడ్మిషన్స్ నిర్వహించబడునని పేర్కొన్నారు. ఈనెల 19న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ప్రవేశ రుసుము, ఎంట్రెన్స్ వివరాలకు 9949765315, 9866841329 నంబర్లలో సంప్రదించాలని, అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



పంచ్ పడితే పతకమే!



- ❖ ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో రాణిస్తున్న తెలుగుతేజం
- ❖ సూపర్ బాక్సింగ్ లీగ్‌లో ఉత్తమ ప్రతిభ
- ❖ దేశసేవ చేస్తూనే క్రీడల్లో రాణిస్తున్న జవాన్
- ❖ ఒలింపిక్స్ పతకమే లక్ష్యమంటున్న వెంకటేశ్వర్లు



సాధించిన పతకాలతో వెంకటేశ్వర్లు..

ఎక్కడో మారుమూల తండాలో పుట్టిన ఆ యువకుడు అంతర్జాతీయ స్థాయి బాక్సర్‌గా ఎదిగాడు. దేశసేవ కోసం సైనికుడైనా.. తాను నేర్చుకున్న బాక్సింగ్‌ను వదల్లేదు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి మండలం దొక్కలబావి తండాకు చెందిన సఫావత్ వెంకటేశ్వర్లు ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో మన రాష్ట్రానికి పతకాల పంట పండిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

- తిరుమలగిరి నుంచి అశోక్

ఆర్మీలో పనిచేస్తూనే..

నల్లగొండలోని మార్కోని ఐటీఐ కళాశాలలో చదువుతున్న సమయంలోనే బాక్సింగ్ వైపు మళ్లాడు వెంకటేశ్వర్లు. అప్పట్లో వన్‌టౌన్ ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న జిలానీ.. వెంకటేశ్వర్లుకు అండగా నిలిచారు. చదువుకు అవసరమైన పుస్తకాలతోపాటు, బాక్సింగ్ కోచింగ్‌కు అన్ని విధాలా సాయం చేశారు. దీంతోపాటు మల్లేష్ మాస్టర్ వద్ద కోచింగ్‌తో మిషన్ ఆన్ రింగ్‌గా మారాడు. వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు గెలిచే స్థాయికి ఎదిగాడు. రెండుసార్లు ప్రొఫెషనల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రపంచ చాంపియన్ అయిన అమీర్‌ఖాన్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నాడు వెంకటేశ్వర్లు. రక్షణ శాఖలో జవాన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు, సెలవుల్లో బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుంటూ వివిధ వేదికలపై రాణిస్తున్నాడు.

అంతర్జాతీయ స్థాయికి..

- ✧ ఇటీవల ఢిల్లీలో జరిగిన సూపర్ బాక్సింగ్ లీగ్‌లో 57.5 కేజీల కేటగిరీలో సిల్వర్ మెడల్ సాధించాడు. సినీనటులు సునీల్‌శెట్టి, రాణాల బాహుబలి బాక్సింగ్ టీమ్‌లో దక్షిణ భారతదేశం నుంచి ప్రాతినిథ్యం వహించిన ఏకైక ఆటగాడిగా గుర్తింపు పొందాడు.
- ✧ మూడుసార్లు ఆలిండియా నేషనల్ చాంపియన్ షిప్‌లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. 2013లో తమిళనాడు కాట్‌పాడ్‌లో సౌత్‌జోన్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ పొందాడు.
- ✧ వెస్ట్‌బెంగాల్ దుర్గాపూర్‌లో జరిగిన ప్రెసిడెంట్ కప్‌లో ప్రతిభ చూపాడు.



ప్రొఫెషనల్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనవరి 15 నుంచి 30 వరకు బ్యాంకాక్‌లో 52 కేజీల విభాగంలో జరిగే ట్రైనింగ్ కమ్ ఫైట్‌కు అర్హత సాధించాడు వెంకటేశ్వర్లు. ఈ పోటీల్లో దేశం తరపున కేవలం ఇద్దరికి మాత్రమే చోటు దక్కింది. వెంకటేశ్వర్లు ట్రైనింగ్ కమ్ ఫైట్‌లో విజయం సాధించాలని ఆశిద్దాం.



> ద్రాక్ష అధికంగా సాగయ్యే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. ముఖ్యంగా ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో విస్తృతంగా పండించే వారు. అయితే కొన్నేళ్లుగా రైతులు ద్రాక్ష సాగుకు దూరంగా జరుగుతూ వస్తున్నారు.

> ఐదారేళ్ల క్రితం వరకు ఇక్కడి ద్రాక్షను విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేవారు. ఇప్పుడు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అందని ద్రాక్ష!

రాష్ట్రంలో గణనీయంగా తగ్గిపోయిన ద్రాక్ష సాగు.. సంక్రాంతి తర్వాత మార్కెట్‌లోకి మహారాష్ట్ర సరుకు

గజ్వేల్ నుంచి యెన్నెళ్లి సురేందర్:

తెలంగాణలో ద్రాక్ష సాగుకు ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాలే ఆధారం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా కొంత విస్తీర్ణం సాగయ్యేది. మొత్తంగా యేటా 50వేల ఎకరాలకుపైగా తోటలు సాగులోకి వచ్చేవి. ప్రత్యేకించి ఉమ్మడి మెదక్ జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం ద్రాక్ష సాగులో సింహభాగాన్ని ఆక్రమించేది. విదేశాలకు ఎగుమతి చేసే సీడ్‌లెస్ థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు ఈ ప్రాంత రైతులు ప్రధానంగా సాగుచేసేవారు. విదేశాలకే కాకుండా కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు కూడా ద్రాక్ష ఎగుమతయ్యేది. కానీ ఈ ఏడాది దిగుమతి చేసుకోవాల్సిందే.

మహారాష్ట్ర నుంచి 'ద్రాక్ష'..

మహారాష్ట్రలో జనవరి మొదటి వారం నుంచి తోటలు కోతకు వస్తుంటాయి. తెలంగాణ జిల్లాల్లో ఫిబ్రవరి చివరి వారంలో కోతకు వస్తాయి. ఒకవేళ ఇక్కడ అడపాదడపా థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు సాగు చేసినా అవి గోళీల్లా గుండ్రంగా ఉంటాయి. కానీ మహారాష్ట్రలో సూపర్ సొనాక, మానిక్‌చమన్ లాంటి రకాలు చిటికన వేలు ఆకారంలో ఉండి మార్కెట్‌లో వినియోగదారుల్ని బాగా ఆకర్షిస్తున్నాయి. వీటి దెబ్బకు మన ద్రాక్ష తట్టుకోలేదు.

గణనీయంగా పడిపోయిన సాగు విస్తీర్ణం

2007, 2008 సంవత్సరాల్లో వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా కోట్లల్లో నష్టపోయిన రైతులు ద్రాక్ష సాగంటేనే జంకే పరిస్థితి నెలకొన్నది. తెలంగాణలో అప్పట్లో 50,000 ఎకరాలకుపైగా ద్రాక్ష తోటలు సాగులోకి వస్తే... ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లా, రంగారెడ్డి జిల్లా కలుపుకొని వెయ్యి ఎకరాలు కూడా సాగులోకి రావడం లేదు. ద్రాక్షతోటల స్థానంలో కాస్త లాభసాటిగా ఉండే కూరగాయల సాగుపై దృష్టి సారించారు. సంక్రాంతి తర్వాత మహారాష్ట్ర సరుకు మార్కెట్‌లోకి వచ్చే అవకాశముంది. ఈ ఏడాది కిలో ధర రూ.60 వరకు పలకనుందని అంచనా.

> ఉదాహరణకు గజ్వేల్ నియోకవర్గంలో 2008లో **1500** ఎకరాల్లో ద్రాక్ష సాగులో ఉండగా అది 2009, 2010లో **150** ఎకరాలకు తగ్గిపోయింది. 2013–14లో **40** ఎకరాలకు పడిపోయింది. ప్రస్తుతం కూడా అదే పరిస్థితి నెలకొన్నది. ఉమ్మడి మెదక్ జిల్లా మొత్తంగా చూస్తే సాగులో ఉన్నది వంద ఎకరాల్లోపే. ఇక్కడ తొమ్మిదేళ్లక్రితం మూడు వేల ఎకరాల్లో 'ద్రాక్ష' సాగైంది.

2006 వరకు ఓకే.. ఆ తర్వాతే..

ఎకరా ద్రాక్ష తోట సాగు చేయాలంటే పదేళ్ల క్రితం కూలీలు, ఎరువులు, ఫంగీసైడ్స్, ఇతర అవసరాలు కలుపుకొని రూ. రెండు లక్షల వరకు పెట్టుబడి అయ్యేది. ప్రస్తుతం ఇది రెట్టింపైంది. ఇంత భారీ పెట్టుబడి పెట్టినా 2006 వరకు రైతులు లాభాలే గడించారు. 2007 నుంచి ద్రాక్ష తోటల సాగుకు సంబంధించి సీను ఒక్కసారిగా మారిపోయింది. ద్రాక్షతోటలు సాధారణంగా జనవరి రెండో వారం నుంచి ఏప్రిల్ నెలలో కోతకు వస్తుంటాయి. ఈ క్రమంలో 2007, 2008 సంవత్సరాల్లో సరిగ్గా కోతల సమయాల్లోనే అకాల వర్షాలు కురిశాయి. 2008లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. మార్చి 23 నుంచి 31 వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఈ పరిణామం వల్ల ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు మండలాల్లోనే కాకుండా రాష్ట్రంలో సాగవుతున్న ద్రాక్ష తోటలకు ఫంగస్ సోకి పళ్లన్నీ విషతుల్యమయ్యాయి. ఈ పరిస్థితుల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

మహారాష్ట్రలో ప్రభుత్వం అండ..

మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి ద్రాక్ష రైతులను ప్రోత్సహిస్తున్నది. కొత్తగా ద్రాక్ష సాగుకు సిద్ధమయ్యే రైతులకు బ్యాంక్ రుణం, ఫంగీసైడ్స్, ఫెస్టిసైడ్స్, ఆధునిక పరికరాలు, పందిరి అల్లడానికి వైరు, డ్రిప్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నది. ఒక వేళ రైతులు నష్టపోతే ఎకరాకు రూ. లక్ష వరకు పరిహారాన్ని అందిస్తున్నది. అంతేకాకుండా బ్యాంకుల్లో పంట రుణాలను రెన్యూవల్ చేస్తున్నది. వీటన్నింటికి తోడు రైతులకు మంచి మార్కెటింగ్ సౌకర్యాన్ని సైతం కల్పిస్తోంది.

జమ్మికుంట(హుజూరాబాద్): జమ్మికుంట పట్టణానికి చెందిన పలువురు మహిళలు సేవా కార్యక్రమాలకు సంకల్పించారు. వెంటనే సమావేశమై సంఘంగా ఏర్పడ్డారు. దానికి 'వాసవీ వనిత క్లబ్' గా నామకరణం చేసుకున్నారు. పేదవారికి చేయూతనందిస్తూ... సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పలువురు మన్ననలను పొందుతూ 'వని త'లూ శెభాష్ అనిపించుకుంటున్నారు.

సామాజిక సేవలో వనితలు



వాసవి వనిత క్లబ్ మహిళలు



హరితహారంలో మొక్కలు నాటుతున్న మహిళలు



వికలాంగుడికి వీల్‌చైర్ అందిస్తున్న క్లబ్ సభ్యులు

2012లో ఏర్పాటు...

జమ్మికుంటకు చెందిన రైస్‌మిల్ వ్యాపారి గర్రెపల్లి రాజమౌళి సతీమణి అరుణాదేవికి సామాజిక సేవ చేయాలని ఆలోచన తట్టింది. అనుకున్నదే తడవుగా.. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన మహిళలతో చర్చించింది. వారి నుంచి మంచి స్పందన రావడంతో 2012లో 'వాసవి వనిత క్లబ్'ను ఏర్పాటు చేశారు. 50 మందితో ప్రారంభమైన క్లబ్ అనేక సామాజిక కార్యక్రమాలతో ముందుకు సాగుతోంది. ప్రస్తుతం క్లబ్‌లో 100 మంది సభ్యులు ఉన్నారు.

'సాక్షి' కథనంతో..

జమ్మికుంటకు చెందిన గుగ్గిళ్ల వాణి..శ్రీవాణి అక్కా చెల్లెల్లు. చిన్నతనంలో ఇద్దరూ నరాలకు సంబంధించిన వ్యాధితో మంచాన పడ్డారు. 2013లో వీరి ధీనగాథపై 'సాక్షి' కథనం ప్రచురించింది. స్పందిచిన వాసవి వనిత క్లబ్ మహిళలు రూ. 5వేల ఆర్థిక సాయం అందించారు. వారిని స్ఫూర్తిగా తీసుకున్న పలువురు ముందుకొచ్చి రూ. 4 లక్షల వరకు సాయం చేశారు. అప్పటి నుంచి ప్రారంభమైన క్లబ్ సామాజిక కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.

వీరు అందించిన సేవలివే...

జమ్మికుంట పట్టణంలో ప్రభుత్వపాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఏటా నోటు బుక్కులు, పెన్నులు అందిస్తున్నారు. మానసిక విద్యార్థులకు బట్టలు, ప్లేట్లు, గ్లాస్‌తో పాటు ఆర్థికంగా ఆదుకుంటున్నారు.పేద కుటుంబాలకు చెందిన యువతుల వివాహాలకు ఆర్థికసాయంతో పాటు పుస్తె, మెట్టలు అందిస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం పట్టణంలోని అయ్యప్ప ఆలయం వద్ద రూ.50వేలతో బస్‌షెల్టర్ ఏర్పాటు చేయించారు. కాన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద రూ. 50 వేలతో ముఖ ద్వారం ఏర్పాటు చేశారు. ఏటా జనవరి 26, ఆగస్టు 15కు పేదలకు చేయూతనందిస్తున్నా రు. హరితహారం కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారు. ముగ్గులపోటీలు నిర్వహిస్తూ యువతుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా మందులు అందిస్తున్నారు.

వేసవిలో చలివేంద్రాలు

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో, ఆలయాల్లో వాటర్‌కూలర్లు ఏర్పాటు చేస్తున్నారు. పేదలకు బియ్యం పంపిణీ, ఆలయాల్లో అన్నదానం చేస్తున్నారు. మహిళా, మాతృదినోత్సవం, గాంధీ జయంతికి ఉచితంగా కుట్టుమిషన్లు, వికలాంగులకు వీల్‌చైర్స్, చెవుడు పరికరాలు అందిస్తున్నారు. ఇవే కాకుండా ఏటా లక్షల రూపాయలకు సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. ఇందుకోసం సభ్యులందరూ సమానంగా వెచ్చిస్తుంటారు.

ఎన్నో కార్యక్రమాలు..



క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. నేను అధ్యక్షురాలిగా పనిచేసిన సమయంలో క్రీడాకారులకు సామగ్రి, పేదలకు ఆర్థికసాయం అందించాం. మహిళలంతా కలిసి ఇలా ముందుకు సాగడంలో ఆనందం ఉంటుంది.ఈ అవకాశం మరిచిపోలేనిది.

– ముక్క మాధవి, మాజీ క్లబ్ అధ్యక్షురాలు

సేవ చేయాలనే...



ప్రజాసేవలో మహిళలూ మా వంతు పాత్ర పోషించాలని 2012లో క్లబ్ ఏర్పాటు చేశాం. అప్పటి నుంచి క్లబ్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. పేదలకు సహాయ, సహకారాలు అందిస్తే మనసు తృప్తిగా ఉంటుంది. మహిళలు ఎందులో తీసిపోరు అనేదానికి మా సంస్థ స్ఫూర్తిదాయకం.

– గర్రెపల్లి అరుణదేవి, క్లబ్ డెప్యూటీ గవర్నర్, జమ్మికుంట

సేవలోనే సంతోషం



ఏడాదికాలంగా క్లబ్‌అధ్యక్షురాలిగా సేవాకార్యక్రమాలు అందిస్తున్నా. పేదలకు, అభాగ్యులకు, అపదలో ఉన్నవారికి సేవ చేయడంలో కలిగే ఆనందం అంతాఇంతా కాదు. చేయూతనందుకుంటున్న వారి కళ్లల్లో కన్పించే ఆనందాన్ని చూస్తుంటే మరింత సేవ చేయాలనే అలోచన ఉంటుంది.

– గౌరిశెట్టి అపర్ణ, క్లబ్‌అధ్యక్షురాలు, జమ్మికుంట



మహిళా

చైత

- ఆర్థిక స్వావలంబనలో సిరిసిల్ల మహిళలు ప్రథమం •
- సమాజ సేవలో జమ్మికుంట వనితలు • ఆరేళ

'ఆమె' ఆర్థికస్వావలంబన దిశగా అడుగులు వేస్తోంది. ఇంటాయనపై ఆ
పడానికి తన వంతు సాయం అందిస్తోంది. రాజన్న సిరిసి
ఏర్పడి 'స్త్రీనిధి' ద్వారా రుణాలు పొంది, వాటిని సద్వినియో
సాధించారు. రెండేళ్లలో సుమారు రూ.12కోట్లకు పైగా లక్ష
99.8శాతం రికవరీ నమోదు చేశారు. రాష్ట్రస్థాయిలో అగ్ర
సొంతం చేసుకున్నారు. జమ్మికుంటకు చెందిన పలువురు
నివ్వాలని సంకల్పించారు. సంఘంగా ఏర్పడి పలు సేవా
అంటూ ముందుకొస్తున్నారు. ఎన్నో సామాజిక కార్యక్రమ
నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్థికంగా బలపడుతున్న
సేవా ధృక్పథంతో ముందుకెళ్తున్న జమ్మికుంట మహిళామ


సిరిసిల్లలో స్త్రీనిధి బ్యాంకు సభ్యులు

స్వశక్తి చాటారు..

స్ఫూర్తి..

కీర్తి

మహిళ



సిరిసిల్లటౌన్: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మహిళా సంఘాల్లో ఆర్థిక చైతన్యం వచ్చింది. రుణాలు తీసుకోవడమే కాదు.. వాటిని సకాలంలో, సక్రమంగా తీర్చడంలోనూ ఆదర్శంగా నిలిచాయి. తీసుకున్న సొమ్మును సద్వినియోగం చేసుకుని ఆర్థిక సాధికారత సాధించాయి. 'స్త్రీనిధి' ద్వారా గత రెండేళ్లలో సుమారు రూ.12కోట్లకు పైగా లక్ష్యానికి మించి రుణాలు పొందాయి. 99.8శాతం రికవరీ నమోదు చేశాయి. దీంతో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించాయి. స్త్రీనిధి అవార్డు సొంతం చేసుకున్నాయి.

ఆర్థికాభివృద్ధికి 'స్త్రీనిధి'..

రుణాలు పొందిన మహిళా గ్రూపుల్లోని సభ్యుల వాటాధనంతో వారి వ్యక్తిగత అవసరాలు, వ్యాపారాభివృద్ధి, సామాజిక అవసరాల నిమిత్తం నాలుగేళ్ల క్రితం ప్రభుత్వం స్త్రీనిధి బ్యాంకు ఏర్పాటు చేసింది. పట్టణ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలు(మెప్మా,సెర్ప్) ఆధ్వర్యంలో బ్యాంకు ద్వారా ఏడాదికి 12.5శాతం వడ్డీతో రూ.25వేల వరకు రుణం ఇస్తున్నారు. ఒక్కో సంఘంలోని ఆరుగురు సభ్యులకు వీటిని అందజేశారు.

'స్త్రీనిధి' ద్వారా ప్రయోజనాలు..

స్త్రీనిధి రుణం పొందడానికి మహిళలు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. స్వశక్తి గ్రూపు సభ్యురాలై ఉండి..ఆన్‌లైన్ ద్వారా రుణానికి దరఖాస్తు చేసుకోవాలి. బ్యాంకర్లు ఆర్జీని విచారించి కేవలం 48గంటల్లోనే దరఖాస్తుదారుల బ్యాంకు అకౌంట్లో సొమ్ము జమచేస్తారు. అంతేకాదు.. రుణం పొందిన వారి పేరిట ప్రభుత్వం రూ.200 బీమా పథకం అమలు చేస్తోంది. తద్వారా రుణగ్రహీతలు ప్రీమియం చెల్లించకముందే.. అకాల మరణం పొందితే మిగతా సొమ్ము మాఫీ అవుతుంది. రుణ మొత్తాన్ని వ్యాపారాభివృద్ధికే కాకుండా పిల్లల చదువులు, కుటుంబసభ్యుల ఆరోగ్యం, ఇతర సామాజిక అవసరాలకూ వినియోగించొచ్చు.

స్త్రీనిధి బ్యాంకులో సమాఖ్యలు	562
సిరిసిల్ల పట్టణ సమాఖ్యలు	75
స్వశక్తి సంఘాల సభ్యులు	18,000

వడ్డీలేని రుణం తరహాలోనే..

సభ్యులు తీసుకున్న రూ.25 వేల రుణ మొత్తానికి ఏడాదికి 12.5శాతం వడ్డీ కట్టినా.. వాటి నుంచి 1.5 శాతం ఏడాదికోసారి బ్యాంకు సభ్యులకు డివిడెండ్ చెల్లిస్తుంది. మిగతా వడ్డీ మొత్తాన్ని సభ్యుల పేరిట బ్యాంకు ఖాతాలో నిర్ణీత గడువు ప్రకారం జమచేస్తుంది. రెండేళ్లపాటు కిస్తీలు చెల్లించే వరకు సభ్యులకు బీమా షరతులు వర్తిస్తాయి. పట్టణంలో 75 సమాఖ్యలుండగా ఇందులో 18వేల మంది సభ్యులు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇందులో 40శాతం మంది మహిళలు స్త్రీనిధి రుణాలు పొందారు. రెండేళ్లుగా 99.8 శాతం రికవరీ నమోదు చేస్తున్నారు. దీంతో గత డిసెంబర్ 29న హైదరాబాద్‌లో పంచాయతీరాజ్ మంత్రి జూపెల్లి కృష్ణారావు, మెప్మా ఎండీ శ్రీదేవి ద్వారా మెప్మా పీడీ కేవీ రమణాచారి, ఏడీఎంసీలత, టీఎంసీ రాజమణి, ఆర్ఎంటీవీ రవికుమార్ అవార్డును అందుకున్నారు.

స్త్రీనిధి రుణాల లక్ష్యం(రూ.కోట్లలో)

ఏడాది	లక్ష్యం	ఇచ్చింది
2016-17	4.26	5.78
2017-18	10	6.13
రెండేళ్లుగా రికవరీ శాతం	99.8	

రెండుసార్లు రుణం తీసుకున్న



రెండేళ్ల క్రితం మా ఆయనతో కలిసి మెడికల్ ఏజెన్సీ ప్రారంభించాం. స్వశక్తి సంఘం నుంచి రుణం తీసుకున్నం. ఆ తర్వాత స్త్రీనిధి ద్వారా రెండుసార్లు రూ.25 వేలు చొప్పున రుణం పొందినం. ప్రతినెలా 20వ తారీఖున కిస్తీ చెల్లిస్తున్నం.

– వెంగళ ఉమ, మెడికల్ ఏజెన్సీ, సిరిసిల్ల

తెలంగాణలోనే 'స్త్రీనిధి'



స్త్రీనిధి బ్యాంకు కేవలం తెలంగాణలోనే ఉంది. స్వశక్తి సంఘాల సభ్యులకు ఆర్థిక చేయూతతో పాటు సామాజిక అవసరాలు తీర్చేందుకు ఈబ్యాంకు దోహదం చేస్తుంది. మన జిల్లా మహిళలు రుణాలు తీసుకోవడం, చెల్లించడంలో రికార్డు నెలకొల్పడం అభినందనీయం. మహిళలు ఇలా ముందుకెళుతూ ఇతర రాష్ట్రాల వారికి ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నా.

– కేవీ రమణాచారి, మెప్మా పీడీ, సిరిసిల్ల

ఐదుదశల్లో అవార్డులు



స్త్రీనిధి అవార్డులను ఐదుదశల్లో గెలుచుకున్నాం. రుణగ్రహీతలు సక్రమంగా కిస్తీలు చెల్లించడమే కాకుండా వాటిని సద్వినియోగం చేసుకోవడం సంతోషదాయకం. జిల్లానుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడం అదే ప్రోత్సాహంతో ఉత్సాహంగా ముందుకు సాగడం అవార్డుకు సహాయ పడింది.

– నాగుల సుమలత, ఏడీఎంసీ

...మహిళా సంఘాలకు దక్కిన 'స్త్రీనిధి' అవార్డు
...ళ్లుగా స్ఫూర్తిదాయక కార్యక్రమాలు

...ఆధారపడకుండా ఇంటిబండిని నడ...ల్లలోని మహిళలు సంఘాలుగా ...గం చేసుకుని ఆర్థిక సాధికారత ...క్ష్యానికి మించి రుణాలు పొంది.. ...స్థానంలో నిలిచి స్త్రీనిధి అవార్డు ...మహిళలు పేదలకు చేయూత ...కార్యక్రమాల్లో 'మేముసైతం' ...ాలు నిర్వహించి ఆదర్శంగా ... రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళలు.. ...ణులపై కథనం...


స్త్రీనిధి అవార్డు తీసుకుంటున్న మెప్మా పీడి కే.వి.రమణాచారి, సిబ్బంది


మెడికల్ ఏజెన్సీ నిర్వహిస్తున్న ఉమ



జగిత్యాల | బుధవారం | జనవరి | 3 | 2018 సాక్షి

కొండగట్టులో భక్తుల రద్దీ





కొండగట్టు(చొప్పదండి): కొండగట్టులో మంగళవారం భక్తుల రద్దీ కొనసాగింది. పుష్కరిణిలో పుణ్యస్నానం ఆచరించిన భక్తులు అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం దాదాపు 25 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. సుమారు రూ.4 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

నిద్రమత్తు.. జీవితం చిత్తు..

- కల్వర్టును ఢీకొట్టిన టాటాఏస్
- ఒకరు మృతి.. జంగపల్లిలో విషాదం



కల్వర్టును ఢీకొట్టిన టాటాఏస్ వాహనం



నివాళి అర్పిస్తున్న ప్రయివేటు ఉపాధ్యాయులు



తిరుపతి(ఫైల్)

అల్గునూర్/ గన్నేరువరం: నిద్రమత్తు ప్రాణం తీసింది.. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామ శివారు లో మంగళవారం వేకువజామున రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. గన్నేరువరం మండలం జంగపల్లికి చెందిన చిలువేరి తిరుపతి (40) గ్రామంలో ఓ ప్రయివేటు పాఠశాల నిర్వహిస్తున్నాడు. రాత్రి సమయంలో ఓ దినపత్రికను తన టాటాఏస్ వాహనంలో సరఫరా చేస్తాడు. రోజులాగానే సోమవారం రాత్రి పత్రికలు తీసుకుని సిద్దిపేటవైపు వెళ్తున్నాడు. నుస్తులాపూర్ శివారులో నిద్రమత్తులో రాజీవ్ రహదారిపై వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న కల్వర్టును ఢీకొట్టింది. ఈ సంఘటనలో తిరుపతిరెడ్డి కాలు నుజ్జునుజ్జయింది. 108 సాయంతో స్థానికులు కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

జంగపల్లిలో విషాదం

తిరుపతి మృతితో జంగపల్లిలో విషాదం అలుముకుంది. ఆష్టక ష్టాలపడుతూ పదేళ్లుగా గ్రామంలో ప్రైవేట్ పాఠశాల నిర్వహిస్తున్నాడు. ఇటీవలే సొంతభవనం నిర్మించాడు. పాఠశాలకు ఆయా గ్రామాల నుంచి పిల్లలను తీసుకరావడానికి టాటాఏస్ వాహనంలో కొనుగోలు చేశాడు. వాహనాన్ని అతనే డ్రైవ్ చేస్తుంటాడు. ఆ వాహనమే మృత్యుశకటమైంది. మృతునికి భార్య నిర్మల, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కూతురు వివాహం జరుగగా ఇద్దరు చదువుకుంటున్నారు. మృతదేహానికి సర్పంచ్, ప్రజాప్రతినిధులు, బెజ్జంకి, గన్నేరువరం ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం నివాళి అర్పించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తిమ్మాపూర్ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపాడు.

యువ కవులకు వేదిక ఎన్నీల ముచ్చట్లు



మాట్లాడుతున్న మధుసూదన్ రెడ్డి

సప్తగిరికాలనీ(కరీంనగర్): నవ తరానికి కావాల్సిన యువకవులను తయారు చేయడంలో ఎన్నీల ముచ్చట్లు శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రచయితల వేదిక కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సామాజిక వేత్త ఎస్సార్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ కోట మురళి ఇంటి ఆవరణలో 55వ ఎన్నీల ముచ్చట్ల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. ఎన్నీల కవితా గానం చేసిన రచనలను సంకలనాలుగా వెలువరించడం అభినందనీయమన్నారు. నవ సమాజ నిర్మాణంలో రచయితలు నిర్విరామంగా ప్రయత్నం చేస్తున్నారని కొనియాడారు. మానేటి కవితా గానం లాంటి సంకలనాలు వెలవరించడానికి తమ తోడ్పాటు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెరవే జిల్లా అధ్యక్షుడు కూకట్ల తిరుపతి, మద్దిపల్లి రవీందర్, సీవీ. కుమార్, విలాసాగరం రవీందర్, మెరుగు ప్రవీణ్, సత్యం, గసిగంటి సంజీవ్, నసీరుద్దీన్, వాసాల వరప్రసాద్, గాలిపల్లి జగదీశ్, వడ్డెపల్లి రాజేశం, విజయశ్రీ, దాసరి శ్రీధర్, సిరిపురం వాణిశ్రీ, అలేఖ్య ఉన్నారు.

రెండు బైక్‌లు ఢీ.. యువకుడు మృతి

ఇద్దరికి గాయాలు



శ్రీనివాస్ మృతదేహం

బోయినపల్లి(చొప్పదండి): అజాగ్రత్త.. అతివేగం యువకుడి ప్రాణం తీసింది. ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న యువకుడు మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. బోయిన్‌పల్లి మండలంలోని వరదవెల్లి ఆర్అండ్ఆర్ కాలనీ వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. బోయినపల్లికి చెందిన బొజ్జ శ్రీనివాస్(32) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. సుతారిగా పని చేసే బొజ్జ శ్రీనివాస్ మరోవ్యక్తి కార్తీక్‌తో కలిసి ద్విచక్రవాహనంపై బోయినపల్లి నుంచి కొదురుపాక వెళ్తున్నాడు. అదే సమయంలో వరదవెల్లి ఆర్అండ్ ఆర్ కాలనీ నుంచి సిమెంట్ ఖాళీ బ్యాగులు కొనుగోలు చేసే ఓ వ్యక్తి ద్విచక్రవాహనంపై అతి వేగంగా.. అజాగ్రత్తగా మేయిన్ రోడ్డుకు వస్తున్నాడు. ఈ క్రమంలో రెండు వాహనాలు ఢీ కొన్నాయి. బొజ్జ శ్రీనివాస్‌కు తలకు, ఎడమ కంతకు బలమైనగాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. వెనక కూర్చున్న కార్తీక్ గాయపడ్డాడు. ప్రమాదానికి కారణమైన వ్యక్తి సైతం గాయపడ్డాడని వాహనాన్ని వదిలి పారిపోయాడని పోలీసులు తెలిపారు. శ్రీనివాస్ తండ్రి లచ్చయ్య కొద్ది సంవత్సరాల క్రితం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడికి భార్య మంజుల ఉంది. తల్లి బొజ్జ రమ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై సురేందర్‌రెడ్డి వివరించారు.

అకౌంట్ రెన్యువల్ పేరిట మోసం

- రూ. 77 వేలు స్వాహా
- కొదురుపాకలో ఘటన

బోయినపల్లి(చొప్పదండి): అకౌంట్ రెన్యువల్ చేయాలని నమ్మించి ఏటీఎం నంబరు తీసుకుని ఓ అగంతకుడు రూ.77 వేలు డ్రా చేసిన ఘటన మండలంలోని కొదురుపాకలో జరిగింది. గ్రామానికి చెందిన బాలగోని జ్యోతికి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతా ఉంది. డిసెంబర్ 29న ఓ అగంతకుడు బ్యాంకు మేనేజర్ పేరిట ఫోన్ చేశాడు. అకౌంట్ రెన్యువల్ చేయాలని, ఏటీఎం, అకౌంట్ నంబర్లు చెప్పమన్నాడు. నమ్మిన జ్యోతి ఏటీఎం పిన్‌నంబర్ చెప్పింది. దీంతో డిసెంబర్ 29న రూ. 40వేలు, మరుసటి రూ. 37 వేలు ఏటీఎం నుంచి డ్రా అయి నట్లు జ్యోతి సెల్‌కు ఎస్ఎంఎస్ వచ్చింది. వెంటనే బ్యాంకుకు వెళ్లి ఖాతా చెక్ చేసుకోగా అందులో నుంచి రూ.77 వేలు డ్రా చేసినట్లు ఉంది. వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

జాతీయ పోటీలకు లక్ష్మీదేవిపల్లి బాలుడు



ప్రతీక్

సారంగాపూర్(జగిత్యాల): మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన బట్టు ప్రతీక్ అండర్– 10 విభాగం స్నోస్కేటింగ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 4 నుంచి 6 వరకు ఢిల్లీలో జరిగే 500మీటర్ల కేటగిరీలో పాల్గొననున్నాడు. ప్రతీక్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కంచెర్ల శ్యామల, ఎంపీటీసీ నల్లసత్తెమ్మ, ఉపసర్పంచ్ ఏలేటి నర్సింహరెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

సత్రం ఎన్నికల్లో చీటింగ్ చేశారు

- మాజీ ఎంపీటీసీ చీకోటి శ్రీహరి

వేములవాడ: వేములవాడలోని ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ఎన్నికల్లో తమను మోసగించారని మాజీ ఎంపీటీసీ చీకోటి శ్రీహరి మంగళవారం తెలిపారు. గత ఎన్నికల సమయంలో తమకిచ్చిన వాగ్దానం ప్రకారం వైస్‌ప్రెసిడెంట్ పోస్టు ఇవ్వలేదని, తాను అధ్యక్ష స్థానం నుంచి విత్‌డ్రా అయితే వైస్‌ప్రెసిడెంట్ పోస్టు ఇస్తామని ప్రస్తుత అధ్యక్షుడు ఏగిన మురళి కుమారుడు రాయబారం తీసుకొచ్చారన్నారు. దానికి తాను ఒప్పుకున్నప్పటికీ తమకిచ్చిన మాట ప్రకారం మెదలకుండా తమనే సంఘం నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటనలు చేయడాన్ని సవాల్ చేస్తూ అధ్యక్షుడు ఏగిన మురళి, కార్యదర్శి బుస్స శ్రీనివాస్‌పై కోర్టులో పరువునష్టం కేసు వేసినట్లు శ్రీహరి చెప్పారు. అప్పట్నుంచి ఇప్పటి వరకు సత్రంలో ఎలాంటి సమావేశాలు నిర్వహించకుండా ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారన్నారని ఆరోపించారు. ఈ విషయమై సత్రం అధ్యక్షుడు ఏగిన మురళిని వివరణ కోరగా, తమపై ఇప్పటికే కరీంనగర్ కోర్టులో కేసు వేశారని, మళ్లీ వేములవాడ కోర్టులో కేసు వేశారని దానికి సరైన సమాధానం చెబుతామన్నారు. సత్రం నియామకాలకు లోబడి పని చేయకపోవడంతోనే జనరల్ బాడీ సమావేశంలో శ్రీహరి పేరు తొలగించామన్నారు.

ఎస్సారెస్పీ నుంచి నీటి నిలిపివేత

జగిత్యాలఅగ్రికల్చర్: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు మంగళవారం సాయంత్రం నీటిని నిలిపివేశారు. మొదటి తడిగా డిసెంబర్ 25న నీటి విడుదల చేసి జనవరి 2న మూసేశారు. రెండో తడిని ఏడు రోజుల తర్వాత ఇవ్వనున్నారు. డిసెంబర్ 25 నుంచి కాలువకు నిత్యం 5500 క్యూసెక్కుల నీరు వదిలారు. చివరి భూముల కు నీందరక రైతులు ఆందోళనలకు దిగారు. డిసెంబర్ 25న ప్రాజెక్టు నీటిమట్టం 1077.90 అడుగులు(46.949 టీఎంసీలు)కాగా, జనవరి 2న 1076.10 అడుగులు(42.452 టీఎంసీ) చేరింది. సరస్వతీ కాలువకు సైతం 500క్యూసెక్కుల నీటిని నిలిపేశారు.

చేపల చెరువులో విషప్రయోగం

- కందులోనికుంటలో చనిపోయిన చేపలు
- రూ.70వేల వరకు నష్టం




కందులోనికుంటలో చనిపోయిన చేపలు

సిరిసిల్లటౌన్: గుర్తుతెలియని వ్యక్తులు విషప్రయోగం చేయడంతో చెరువులోని చేపలు మృతి చెందాయి. సిరిసిల్లకు చెందిన గంగపుత్రులు అగ్రహారం శివారులోని కందులోనికుంటలో చేపలు పెంచుతున్నారు. మంగళవారం జాలర్లు చేపలు పట్టేందుకు చెరువుకు వెళ్లగా మృత్యువాత పడి ఉన్నాయి. విషయం తెలిసిన గంగపుత్రుల సంఘం జిల్లా అధ్యక్షుడు కూర దేవేందర్ చెరువు వద్దకు వెళ్లి మృత్యువాత పడిన చేపలను పరిశీలించారు. విషప్రయోగంతోనే చేపలు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. నాయకులు వంగల కనుకయ్య, గడప రమేష్, మూడారి శ్రీనివాస్, కూర నర్సయ్య, కూర శ్రీధర్, కృష్ణహరి, కిషన్, లక్ష్మణ్ ఉన్నారు.

అంకెలు కలపండి రంగులు వేయండి



పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.


కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





వెండితెర



హలో:
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీప: శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00
ఎంసీప: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీప:నటరాజ్ (జగిత్యాల – 221263) 11.00, 2.00, 6.00, 9.00 .

సమాచారం

రేపు ఎస్టీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

సారంగాపూర్: ఎస్టీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న ఔత్సాహికులకు రేపు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పుల్లయ్య తెలిపారు. సారంగాపూర్, బీర్పూర్ మండలాల నుంచి దరఖాస్తు చేసుకున్న వారు ధృవీకరణ పత్రాలు తీసుకరావాలని సూచించారు.

ట్యాలీపై ప్రత్యేక శిక్షణ

జగిత్యాల టౌన్: ఈ నెల 3న జిల్లా కేంద్రంలోని సితార కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్, నాలెడ్జ్ ఆధ్వర్యంలో బీకాం విద్యార్థులకు ట్యాలీ ప్రాకెజ్ ద్వారా జీఎస్టీపై అకౌంటింగ్ కోర్సుపై శిక్షణ ఇస్తున్నట్లు నలంద కళాశాల కరస్పాండెంట్ నరేష్ తెలిపారు. తరగతులు ఈ నెల 3 నుండి మార్చి 12 వరకు ఉంటాయని పేర్కొన్నారు.

నియామకం

యువమిత్ర అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా కేజీరాం

రాయికల్: మండలంలోని భూపతిపూర్ గ్రామ యువమిత్ర అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా కేజీరాం, ఉపాధ్యక్షుడిగా నెల్లూరి భూమేశ్, ప్రధాన కార్యదర్శిగా చంద్రయ్య, కార్యదర్శిగా ఇంద్రాల ఆశయ్య, కొమ్ము మహేశ్, రాములను మంగళవారం ఎన్నుకున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



జగిత్యాలటౌన్/జగిత్యాల/జగిత్యాలఅగ్రికల్చర్: జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో టీఎస్ పేటా క్యాలెండర్‌ను డీఈవో వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి క్రీడల్లో రాణించేలా కృషి చేయాలన్నారు. అధ్యక్షులు పడాల విశ్వప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుంచు అశోక్, రాష్ట్ర బాధ్యులు కృష్ణప్రసాద్, శ్రీనివాస్, అజయ్, విజయ్, వేణు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను డీఈవో వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు కత్తి సత్తయ్య, కార్యదర్శులు జావీద్, ఉప్పుల రవీందర్, వనతడుపుల మురళి, శంకర్ రావు పాల్గొన్నారు. వ్యవసాయాధికారుల సంఘం డైరీని కలెక్టర్ శరత్ కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ రాజేశం, జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, జగిత్యాల జిల్లా వ్యవసాయాధికారుల సంఘం అధ్యక్షుడు, జగిత్యాల ఏడీఏ రాజేశ్వర్, సంఘ ఉపాధ్యక్షుడు కాంతారావు, ప్రధాన కార్యదర్శి షాహిద్ అలీ, కార్యదర్శి కె. యోగిత, జిల్లాలోని వ్యవసాయాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను డీఈవో వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈద్గా స్థలాలను పరిరక్షించాలని ఎమ్మెల్యే వినతి

రాయికల్: మండలంలోని ఈద్గా స్థలాలను పరిరక్షించాలని కోరుతూ రాయికల్ మైనార్టీ సంఘ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో కలిసి జగిత్యాల ఆర్డీవో నరేందర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఈద్గా స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని, వాటిని అధికారులు పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ మెంబర్ మొబిన్, మైనార్టీ నాయకులు మున్ను, శంషీర్, రహీం, సాదిక్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ఆర్డీవోకు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

రాయికల్: రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎనగందుల ఉదయశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని 24 గంటల పాటు త్రీఫేస్ కరెంట్ ఇస్తున్న రైతు బాంధవుడు సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కుంట గంగారెడ్డి, డైరెక్టర్లు ఓరుగంటి మోహన్‌రావు, చిన్న కిష్టయ్యగౌడ్, నర్సారెడ్డి, సంజీవ్, వెంకటేశ్, జలపతిడ్డి, జీవన్‌రెడ్డి, మల్లేశం, నాయకులు లింగంగౌడ్ పాల్గొన్నారు.



రాయికల్‌లో సీఎం చిత్రపటానికి నాయకుల క్షీరాభిషేకం

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

బీర్‌పూర్: మండలంలోని తుంగూర్ గ్రామంలో మంగళవారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి స్థానిక ప్రజాప్రతినిధులు,రైతులు క్షీరాభిషేకం చేశారు. ఎర్రచెరువును నింపడానికి ప్రత్యేక ఫీడర్ చానల్‌కు నిధులు మంజూరు కావడంతో స్థానికులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఫీడర్‌చానల్ నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషిచేసిన ఎంపీ కవిత,మంత్రి హరీశ్ రావు, డా.సంజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. సర్పంచ్ ముక్కశంకర్,ఉపసర్పంచ్ ఆడెపు మంజుల,రైతుసమితి అధ్యక్షుడు మిట్లపెల్లి గంగరాజం పాల్గొన్నారు.

సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు అన్యాయం

సారంగాపూర్: సీపీఎస్ విధానంతో 1.20 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని ఉపాధ్యాయ సంఘ నేతలు అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఆయుత ధర్మదీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. 7న గజ్వేల్‌లో జరిగే ఆయుత ధర్మదీక్షకు మండలంలోని ప్రతి ఉద్యోగ, ఉపాధ్యాయుడు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ వ్యతిరేక ఉధ్యమ కమిటీ , ఎస్టీయూ నాయకులు జిల్లా ప్రధానకార్యదర్శి సర్వ సతీష్, మండలశాఖ అధ్యక్షుడు వెంకటేష్, మండల ప్రధానకార్యదర్శి వంశీ, రాజుగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మదీక్ష పోస్టర్ ఆవిష్కరణ

రాయికల్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయుత ధర్మదీక్ష పోస్టర్‌ను ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి నర్సయ్య మాట్లాడుతూ కొత్త పింఛన్ విధానంతో ఉద్యోగులు వారి కుటుంబాలకు నష్టం ఏర్పడుతుందన్నారు. ఈనెల 7న గజ్వేల్‌లో నిర్వహించే ఆయుత ధర్మదీక్షకు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. అధ్యక్షుడు వేల్పుల గంగరాజం, ఉపాధ్యక్షుడు దొంతి సతీశ్, ప్రధాన కార్యదర్శి చిలువేరి విజయ్, కోశాధికారి అభయ్‌రాజు, పాల్గొన్నారు.

ఉద్యమ చరిత్రను భావితరాలకు అందించాలి

జగిత్యాల టౌన్: జిల్లా ఉద్యమ చరిత్రను భావితరాలకు అందించాలని జిల్లా అభివృద్ధి ఫోరం కన్వీనర్ హరి అశోక్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో కార్యాలయంలో మాట్లాడారు. తొలి, మలిదశ ఉద్యమాలు జిల్లా కేంద్ర బిందువుగా నడిచాయన్నారు. ఉద్యమాలు, సకల జనుల సమ్మె అంశాలను భావితరాలకు అందించాలని ప్రజాప్రతినిధులు, మేధావులను పిలుపునిచ్చారు. ఎండీ వకీల్, భోగ శశిధర్, ఆకుల సత్యం, విజయ్, పాల్గొన్నారు.

దేశానికి పట్టిన చీడ కాంగ్రెస్

జగిత్యాల: దేశానికి పట్టిన పీడ కాంగ్రెస్ పార్టీ అని, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూడలేక రాద్ధాంతం చేస్తున్నారని టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సాగునీరు, తాగునీటి కోసం సీఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు కళ్లున్నా కనబడనట్లు నటిస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్నారన్నారని తెలిపారు. నాయకులు రౌతు గంగాధర్, పడాల తిరుపతి, నక్కల రవీందర్‌రెడ్డి, జుంబర్తి శంకర్, బాలముకుందం, మోర హన్మండ్లు, మహిపాల్ రెడ్డి, దావ సురేశ్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ వినియోగించుకోవాలి

జగిత్యాల: సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. పార్టీ కార్యాలయంలో పట్టణానికి చెందిన 11 మందికి సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరైన రూ.3.40 లక్షల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గట్టు సతీశ్, వెంకటేశ్వర్‌రావు, రాచర్ల విజయ్, కచ్చు లత, శ్రీమంజరి, అనురాధ, రాజేశ్, పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందనలు

జగిత్యాల: జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు శాతావాహన యూనివర్సిటీ తరుపున ఎంపికైన ఎస్ఎస్వీ డిగ్రీ కళాశాల విద్యార్థి మనోజ్‌ను కళాశాల చైర్మన్ నవీన్‌రెడ్డి అభినందించారు. మనోజ్ విశాఖపట్నంలో జరిగే జాతీయస్థాయి క్రికెట్ పోటీలలో పాల్గొన్నాడు.

ఎన్ఎస్ఎస్‌తో సేవా దృక్పథం

రాయికల్: ఎన్ఎస్ఎస్‌తో విద్యార్థుల్లో సేవా దృక్పథం అలవడుతుందని సినీదర్శకుడు రాజ్‌నరేంద్ర అన్నారు. మండలంలోని రామాజీపేటలోని ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ యువకుల్లో ఎన్ఎస్ఎస్‌తో సేవ దృక్పథంతో పాటు దేశభక్తి పెంపొందుతుందన్నారు. స్వచ్ఛభారత్ అవార్డు గ్రహీత బోగ అశోక్, సర్పంచ్ వాసరి రవి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎనుగంటి రవి, ప్రోగ్రాం ఆఫీసర్ గంగారెడ్డి పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసిన సర్పంచులు

మేడిపెల్లి: జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమను మంగళవారం పలువురు సర్పంచులు, వివిధ గ్రామాల ప్రజలు, నాయకులు, రైతులు కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని లింగంపేట, దేశాయిపేట, గోవిందారం, రాజలింగంపేట గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు కరీంనగర్‌లోని ఆమె నివాసంలో కలుసుకుని ఎల్లంపెల్లి, సూరమ్మ చెరువుతో పాటు కలిగోట చెరువు నుంచిసాగునీరు వచ్చేలా చూడాలని కోరారు. దీంతో నీటి పారుదల శాఖ అధికారులను పిలిచి పనులు తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అంగడి ఆనందం, వైస్ ఎంపీపీ ఉలిసె శ్రీనివాస్, సర్పంచులు పాల్గొన్నారు.

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల

సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)

$\angle BQP = \angle BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

ΔPQB ~ ΔCDB అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

ΔPQD~ΔABD

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ గమనిక: ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= 4x–3, AE=8x–7, BD= 3x–1, CE= 5x–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.




పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)

'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'

లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^0$ అయితే..


$(AC)^2 = (AB)^2+(BC)^2$



మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

∴ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



10th Class Special
మ్యాథమెటిక్స్ (తె.మీ.)

జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి

$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$


$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$

$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$

$= AB^2 + PQ^2$

(∵ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$
$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$
$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

∴AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. ($\because 13^2 = 5^2 +12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ., AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి



గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.

ΔABC వైశాల్యం $= \frac{1}{2}$ భూమి × ఎత్తు

$= \frac{1}{2} \times BC \times AC = \frac{1}{2} \times 5 \times 12 = 30cm^2$

ΔABC వైశాల్యం $= \frac{1}{2}$ భూమి×ఎత్తు

$= \frac{1}{2} \times AB \times CD = \frac{1}{2} \times 13 \times p$


$\Rightarrow \frac{1}{2} \times 13 \times p = 30 \Rightarrow p = \frac{60}{13}$

= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి


i) pc= ab,

ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. $2\sqrt{a}$ సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao

Senior Faculty,
Hyderabad



టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ - ఇంగ్లిష్
ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.


Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.



Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: *(AP TET - 2015)*

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3) Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.

Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.

Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

ఆహారం మరింత పౌష్టికం

• ప్రతిరోజు గుడ్డు, నెయ్యి • నెలలో ఆరుసార్లు మాంసాహారం



కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల

జగిత్యాల టౌన్: పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్య నందించాలనే ఉద్దేశ్యంతో బీసీ, మైనార్టీ గురుకులాలు, కేజీబీవీలను ఏర్పాటు చేసింది. పాఠశాలల్లో విద్యార్థులకు పోషకాహార లోపం ఏర్పాడుతుందని ప్రభుత్వం ప్రతిరోజు గుడ్డు, నెయ్యి, చికెన్ అందజేస్తుంది. మరింత మెరుగుపడేందుకు మరిన్ని మాంసాహారాలను మెనూలో చేర్చింది. బీసీ, మైనార్టీ గురుకులాల్లో ఇప్పటికే అందజేస్తుండగా, కేజీబీవీల్లో కొత్త సంవత్సరం కానుకగా అమలులోకి వచ్చింది.

బీసీ గురుకులాల్లో

జిల్లాలోని జగిత్యాల పట్టణం, మెట్‌పల్లి, వెల్గటూర్‌లో బీసీ గురుకులాలను ఏర్పాటు చేశారు. వీటిలో 544 మంది విద్యార్థులు చదువుతున్నారు. పోషకాలు కలిగిన కూరగాయాలతో పాటు, ప్రతిరోజు గుడ్డు, 75 గ్రాముల నెయ్యి, బూస్ట్, పాలు, పెరుగు, నెలకు నాలుగుసార్లు చికెన్‌ను అందజేస్తున్నారు.

మైనార్టీ గురుకులాల్లో

జిల్లాలో జగిత్యాలలో బాలికల, బాలుర, కోరుట్లలో బాలుర, మెట్‌పల్లిలో బాలుర, ధర్మపురిలో బాలికల మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేయగా, 1150 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పోషకాలు కలిగిన కూరగాయాలతో పాటు, నెలకు రెండుసార్లు చికెన్, రెండుసార్లు మటన్ అందజేస్తున్నారు.

కేజీబీవీల్లో...

జిల్లాలో 14 కస్తూర్బా పాఠశాలలుండగా సుమారు 2100 మంది విద్యార్థినిలు చదువుతున్నారు. పౌష్టికాహార లోపంతో రక్తహీనత వస్తుందని ప్రభుత్వం గుర్తించడంతో పాలు, గుడ్డుతో పాటు నెలకు నాలుగుసార్లు చికెన్, జనవరి నుంచి నెలకు రెండుసార్లు మటన్ అందజేస్తూ పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

పౌష్టికాహారం అందించాలనే..



ఇంటికి దూరంగా ఉండి వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో చికెన్, మటన్ అందజేస్తున్నాం. నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

– మహమూద్ అలీ, మైనార్టీ వెల్ఫేర్ సూపరింటెండెంట్

నేడు ముంపు బాధితులతో కలెక్టర్ సమావేశం

సారంగాపూర్(జగిత్యాల): మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ శరత్ రోల్లవాగు ముంపు బాధితులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వసంత తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశంలో పోతారం, గణేష్‌పల్లి గ్రామ రైతుల భూములు ముంపుకు గురవుతున్న నేపథ్యంలో వారికి పరిహారం అందించడం, భూమి ధర నిర్ణయంపై ఈ జరుగుతోందని తెలిపారు.

విధులు బహిష్కరణ


కోరుట్ల కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కోరుట్లటౌన్: కోరుట్ల కోర్టు ఎదుట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి శ్రీనివాస్‌రావు, రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాయికల్‌ను ఎప్పటిలాగే కోరుట్ల కోర్టు పరిధిలో ఉంచాలని డిమాండ్ చేశారు. తొలగించడంపై నిరసనగా వరుసగా 4 రోజులు కోర్టు విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. బైరి విజయ్, చెన్న విశ్వనాథం, కడకుంట్ల సదాశివ్, చాప కిషోర్, బోయిని సత్యనారాయణ, అశోక్, ఆంజనేయులు, సురేశ్, రాజేశ్‌ఖన్నా , శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొన్నారు.

నియామకం


సాయికుమార్

మెట్‌పల్లి(కోరుట్ల): బీజేపీ ఐటీ, సోషల్ మీడియా విభాగం జిల్లా కన్వీనర్‌గా పట్టణానికి చెందిన మిట్టపల్లి సాయికుమార్‌ను నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు బాజోజి భాస్కర్ అందజేశారు. సోషల్ మీడియా ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సాయికుమార్‌కు సూచించారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మోహన్‌రెడ్డి


మోహన్‌రెడ్డి

రాయికల్(జగిత్యాల): బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాయికల్ మండల కేంద్రానికి చెందిన మోటకాడి మోహన్‌రెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు బాజోజీ భాస్కర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని, తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

మోహన్‌రావుపేటలో ఉద్రిక్తత

• న్యూఇయర్ వేడుకల్లో వివాదం • ఎస్సై విచారణ


గ్రామ పంచాయితీ వద్ద గుమిగూడిన ఇరు వర్గాలు

కోరుట్లరూరల్: మండలంలోని మోహన్‌రావుపేటలో కొత్త సంవత్సరం వేడుకల్లో యువకుల మధ్య నెలకొన్న వివాదం ఉద్రిక్తగా మారింది. డిసెంబర్ 31న గ్రామంలో రాత్రి సమయంలో కొంత మంది యువకులు మద్యం మత్తులో గొడవ పడ్డారు. ఓ యువకుడు తప్పించుకుని తమ బంధువు ఇంట్లో తలదాచుకోగా మరి కొందరు యువకులు అక్కడికి చేరుకుని గొడవకు దిగారు. దాక్కున్న యువకున్ని తమకు అప్పగించాలని ఇంటి గేట్లు తొలగించి గొడవ చేశారు. ఇంట్లో ఉన్న మహిళలపై బీర్లు చల్లినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రవికుమార్ మంగళవారం విచారణ జరిపారు. ఈ సందర్భంగా గొడవకు దిగిన ఇరువర్గాల వారు పంచాయతీ కార్యాలయం వద్ద గుమిగూడటంతో ఉద్రిక్తత నెలకొంది. గొడవలో పాలుపంచుకున్నట్లుగా ఆరోపణలు వచ్చిన యువకులను ఎస్సై అదుపులోకి తీసుకున్నారు. పూర్తి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

'దళితుల మధ్య విభేదాలు సృష్టిస్తున్న ప్రభుత్వం'

మేడిపెల్లి(వేములవాడ): రాష్ట్రంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు ఇచ్చిన హామీలు విస్మరించడమే కాకుండా వారి మధ్య విభేదాలు సృష్టిస్తుందని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ దళితులకు మూడెకరాల భూమి, కేజీ టు పీజీ ఉచిత విద్య, ఇతర వాగ్దానాలు చేసి తీరా అధికారంలోకి వచ్చాక విస్మరించిందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న టీఆర్‌ఎస్ సర్కార్ ఇప్పటికైనా ఇచ్చిన మాటను నిలుపుకోవాలని డిమాండు చేశారు. జిల్లా అధ్యక్షుడు మకిలి ఇజ్రాయిల్, దొనిపాల శంకర్, చిట్యాల గణేష్, ప్రశాంత్, అంతడుపుల తిరుపతి, మకిలి సురేష్, సోన్ పాల్గొన్నారు.

లైంగికదాడికి పాల్పడ్డ వారిపై కేసు

జగిత్యాల క్రైం: మండలంలోని హస్నాబాద్ గ్రామంలో ఐదురోజుల క్రితం గుర్తుతెలియని యువతిపై అత్యాచారం చేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ ప్రకాశ్ తెలిపారు. ఇద్దరు ప్రేమికులు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా హస్నాబద్‌కు చెందిన బాపారపు వంశీ, మారంపల్లి శ్రీనివాస్, గడప రాజు, యువతిని పట్టుకొని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

యువకుడిపై కేసు

కథలాపూర్(వేములవాడ): మండలంలోని గంభీర్‌పూర్‌కు చెందిన చీర్ల వంచ ప్రభాకర్, అదే గ్రామానికి చెందిన మహిళ సెల్‌ఫోన్‌కు అసభ్యకరమైన మెస్సెజ్‌లు పంపిస్తూ వేధింపులకు పాల్పడటంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై జాన్‌రెడ్డి తెలిపారు. అసభ్యకరమైన మెస్సెజ్‌లు పంపించొద్దని బాధిత మహిళ కుటుంబీకులు ఓసారి హెచ్చరించారు. అయినా యువకుడి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

బావిలో పడి వృద్ధురాలి మృతి

మల్లాపూర్(కోరుట్ల): మండలంలోని సిరిపూర్‌కు చెందిన సోమ సత్తమ్మ (60) అనే వృద్ధురాలు వ్యవసాయ బావిలో పడి మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సోమ లింగారెడ్డి భార్య సత్తమ్మకు కొంత కాలంగా మానసిక్థితి సరిగా లేదు. గ్రామానికి చెందిన కాసారపు లచ్చగౌడ్ తోటలోని వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందింది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.





ఘనంగా 'శ్రీ పుష్పయాగం'

మల్లాపూర్(కోరుట్ల): ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో మంగళవారం గోదాదేవి సమేత శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామికి 'శ్రీ పుష్పయాగం' నిర్వహించారు. ఆలయ అర్చకులు వొద్దిపర్తి వెంకటరమణాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన తిరుమల తిరుపతి ప్రధానార్చకులు శ్రీనివాస రాఘవచార్యుల సహస్తములతో 10రకాల పుష్పాలను స్వామి వారికి సమర్పించి యాగాన్ని నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ ఎలాల జలపతిరెడ్డి, ఎఎంసీ వైస్ చైర్మన్ చిట్యాల లక్ష్మణ్, సీడీసీ మాజీ చైర్మన్ అల్లూరి ఆదిరెడ్డి, వీడీసీ మాజీ చైర్మన్ న్యావనంది నడ్పి నర్సయ్య, ముద్దం సత్యానారాయణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ సిరిపురం రవీందర్, లయన్స్‌క్లబ్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, వెంకటేశ్వర దీక్షదారులు మార్గం రాజేశ్వర్, క్యాతం శ్రీనివాస్‌రెడ్డి, సాంబారి శంకర్, ముద్దం శ్రీనివాస్‌గౌడ్, నాయిని అంజాగౌడ్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శైలేంద్రకుమార్ జోషి..

జగిత్యాల: జిల్లాలో ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియ పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వ నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శైలేంద్రకుమార్ జోషి అన్నారు. జిల్లా కలెక్టర్‌తో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్ట్‌ల వివరాలు..ఎంత మేర భూసేకరణ అవసరం.. ఎంత మేర నిధులు అవసరమో నివేదిక సమర్పించాలన్నారు. ఇంతవరకు కేటాయించిన నిధులు వినియోగ ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని పేర్కొన్నారు. నిరంతర సమీక్ష నిర్వహించి భూసేకరణ వేగవంతం చేయాలని సూచించారు. కలెక్టర్ శరత్ మాట్లాడుతూ జిల్లాలో సదర్‌మాట్ ప్రాజెక్ట్‌కు 351 ఎకరాలు, రంగదామునిపల్లి ప్రాజెక్ట్‌కు 12.31, బొల్లికుంట ప్రాజెక్ట్‌కు 21.18, కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద రాంసాగర్ పంప్‌హౌస్‌కు 22.18, రాజేశ్వర్‌రావుపేట పంప్‌హౌస్‌కు 16.35 ఎకరాల భూసేకరణ పూర్తిచేసినట్లు వివరించారు. బోర్నపల్లి ప్రాజెక్ట్‌కు 831 ఎకరాలు, రోల్లవాగు ఆధునీకరణకు 193.05 ఎకరాలు సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సారెస్పీ ప్యాకేజీ కింద 116.02 ఎకరాలు, ప్యాకేజీ–3 కింద 112 ఎకరాల భూసేకరణ విషయంపై సర్వేప్రక్రియ చేస్తున్నట్లు చెప్పారు. రోల్లవాగు ఆధునీకరణ ఎస్సారెస్పీ–1,2 ప్యాకేజీల కింద మొత్తం 541.25 ఎకరాల భూసేకరణకు రూ.58 కోట్లు నిధులు అవసరమున్నట్లు చెప్పారు. కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ రాజేశం, డెప్యూటీ కలెక్టర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ శరత్

మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలి

మిషన్ భగీరథ పనులను వేగవంతం చేసి గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ శరత్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో మిషన్ భగీరథ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పైప్‌లైన్ తాత్కాలిక 2హెచ్ఎస్ఆర్ కనెక్షన్ పనులను ఈ నెల 17లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్నచిన్న అవాంతరాలు తొలగించాలన్నారు. పంప్‌హౌస్ పనులు పూర్తయినట్లు, ఆరు పంపుసెట్లకు గాను ఒక పంపుసెట్టు అందినట్లు తెలిపారు. ఇంట్రా విలేజ్ పైప్‌లైన్ పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా 1866.80 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ల ఏర్పాట్లు జరిగాయని, మార్చివరకు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో 329 ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణాలకుగాను 150 కాంట్రాక్టర్లకు అప్పగించినట్లు, 187 వోహెచ్ఎస్ఆర్‌ల నిర్మాణాలు గ్రౌండింగ్ చేసినట్లు పేర్కొన్నారు. అగ్రిమెంట్ చేసుకుని నిర్ణీత గడువులోగా పూర్తిచేసేలా కాంట్రాక్టర్లకు నోటీసులు అందజేయాలన్నారు. మిషన్ భగీరథ ఈఈ జ్ఞానకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ రాంచంద్రం పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ..


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మార్క్‌ఫెడ్ చైర్మన్ బాపురెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, డీపీఆర్వో

జగిత్యాల: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు కలెక్టర్ శరత్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గతేడాది సాధించినట్లే ఈ సంవత్సరం విజయాలు సాధించాలని అధికారులకు సూచించారు. మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


శుభాకాంక్షలు తెలుపుతున్న అటవీశాఖ సిబ్బంది, వైద్యశాఖ ఉద్యోగులు, డీఈవో వెంకటేశ్వర్లు

కలెక్టరేట్ ఎదుట నిరసన

జగిత్యాల/జగిత్యాలటౌన్: భారతీయ వైద్య మండలి స్థానంలో జాతీయ వైద్య కమిషన్ ఏర్పాటుచేసే బిల్లును వ్యతిరేకిస్తూ ఐఎంఏ సంఘం నాయకులు కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. బిల్లులో లోపాలున్నాయని, బిల్లు ద్వారా వైద్యపరమైన విధుల నిర్వహణకు ఆటంకం వాటిల్లుతుందన్నారు. ఐఎంఏ అధ్యక్షుడు గురువారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



పాఠాలు నేర్పే గోడలు..!

• ఆకర్షణీయంగా బొమ్మలు, రాతలతో విద్యాబోధన • వినూత్న రీతిలో పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయులు • ప్రత్యేకత చాటుకుంటున్న పాఠశాలలు

ఇక్కడి బడిగోడలు విద్యార్థులకు విజ్ఞానం పంచుతున్నాయి. వాటిపై చిత్రించిన సైన్స్, భౌగోళిక చిత్రపటాలు, పూలు, పండ్లు, ఎక్కాలు, జాతీయ, రాష్ట్రీయ చిహ్నాలు విద్యార్థులు వాటిపై త్వరగా అవగాహన పెంపొందించుకోవడానికి దోహదం చేస్తున్నాయి. ఇలాంటి వినూత్న పద్ధతులతో ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తుండడంతో చదువుపై విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు.

గొల్లపల్లి: మండలంలోని బీబీరాజ్‌పల్లి, శంకర్‌రావుపేట, మల్లన్నపేట, వెంగళాపూర్‌తోపాటు పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, గోడలపై చిత్రించిన బొమ్మలు, చిత్రాల సాయంతో ఇక్కడి ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ చదువుపై ఆసక్తి కల్గిస్తున్నారు. వివిధ వస్తువులను ప్రదర్శిస్తూ పాఠాలు చెబుతూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. పాఠశాల ఆవరణలో పచ్చదనంతో కూడిన గార్డెన్ విద్యార్థులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. పాఠశాలల్లో నిజాయతీ పెట్టే, పోస్టుబాక్స్, గోడ పత్రిక నిర్వహణతో విద్యార్థులతో విజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనందిస్తుస్తూ హెచ్‌ఎంలు ఆదర్శంగా నిలుస్తున్నారు.



జంతువుల చిత్రాలు



వారాలు, రుతువులు కాలచక్రం



నోట్‌బుక్‌లు పరిశీలిస్తున్న హెచ్‌ఎం


పిల్లలకు అర్థమవ్వాలనే తపనతో..



పిల్లలకు అర్థమయ్యేలా బోధించాలనే తపనతో పలు రకాలుగా ఆలోచించా. ఉపాధ్యాయులు ప్రతీరోజు తరగతి గదిలో గీసిన బొమ్మల ఆధారంగా విద్యార్థులకు బోధిస్తుంటారు. వారి నుంచి మంచి స్పందన వస్తోంది. ఏకాగ్రతతో వింటున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా విద్యార్థులను ఆకర్శించడమే ధ్యేయం.

- లింగయ్య, హెచ్‌ఎం, బీబీరాజ్‌పల్లి

• పొంచిఉన్న ప్రమాదం



గొల్లపల్లి: మండలకేంద్రంలోని ఎస్సీకాలనీలో విద్యుత్ తీగలు చెట్ల కొమ్మల మధ్య నుంచి ఉండడం ప్రమాదకరంగా మారింది. తడిగా ఉన్నప్పుడు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. గాలిదుమారం వీచినప్పుడు విద్యుత్ అంతరాయం నెలకొంది. మరమ్మతు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346643

న్యూస్ బాక్స్

ఇంక్రిమెంట్ల ప్రకటనపై హర్షం

బుగ్గారం: విద్యుత్ సిబ్బంది సేవలు గుర్తించిన ప్రభుత్వం వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు ఇంక్రిమెంట్లను ప్రకటించడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రస్తుత పీఆర్సీతో ఉద్యోగులకు ఆర్థిక పరిస్థితి మెరుగుపడనున్నట్లు తెలిపారు. 24 గంటల విద్యుత్ ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ జుంబర్తి రమేశ్, లైన్‌మన్ లక్ష్మయ్య, జూనియర్ లైన్‌మన్ సత్యనారాయణ, మల్లేశం, బిల్ కలెక్టర్ సురేందర్‌స్వామి, గంజి జగన్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో పౌర్ణమి వేడుకలు

గొల్లపల్లి: మండల కేంద్రంలోని బెస్తపల్లె హనుమాన్ దేవాలయంలో పౌర్ణమి సంధర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కుల చెల్లించుకున్నారు. అభిషేకం, హోమం తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆకుల మహేందర్, లావణ్య దంపతులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రేణికుంట రాజేశం, బొల్లం రమేశ్, ఎర్ర రాజేశం, బొల్లం ముస్కు నిషాంత్, బోయ పోతు గంగాధర్, క్యాస సతీశ్, భీమ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార రథం వద్ద అయ్యప్ప భక్తుల పూజలు

ధర్మపురి : ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన ప్రచారరథం వద్ద అయ్యప్ప భక్తులు మొక్కులు చెల్లించారు. స్వామి వార్లను క్షేత్రమహత్మ్యంను ఊరూర తెలిపేందుకు ఓ భక్తుడు బహూకరించిన ప్రచారరథం వద్ద మొక్కులు చెల్లించారు.

ఎస్సైకి సన్మానం

ధర్మపురి : ధర్మపురి ఎస్సై లక్ష్మీనారాయణకు సీఐ పదోన్నతి పొందినందుకు మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. ధర్మపురి మండల కేంద్రంలో నాయీబ్రాహ్మణుల సంఘం వారి ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం చేపట్టారు. అనంతరం ఎస్సై నుంచి సీఐగా పదోన్నతి పొందిన లక్ష్మీనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కంది తిరుపతి, ఉపాధ్యక్షుడు పాల గణేశ్, సంబెట శంకర్, బర్కం సతీశ్, ప్రభాకర్, శ్రీరాముల రాజేశ్, సత్తన్న, రాజన్న, పసునూటి మహేశ్, కంది శేఖర్ తదితరులున్నారు.

ఉద్యోగ కల్పనలో ప్రభుత్వం విఫలం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీ మాస్ నాయకులు

బుగ్గారం: ఉద్యోగ కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని టీ మాస్ జగిత్యాల జిల్లా కో కన్వీనర్ రాజలింగు అన్నారు. మండలకేం ద్రంలో టీ మాస్ ఆధ్వర్యంలో ఈనెల5న జగిత్యాలలో నిర్వహించే సభకు సంబంధించిన పోస్టర్‌ని ఆవిష్కరించారు. టీమాస్ నాయకులు మాట్లాడుతూ దళితులకు 3 ఎకరాల భూమి, పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తానని హామీ ఇచ్చిన నాయకులు ఇప్పుడు వాటిని విస్మరించారన్నారు. ప్రస్తుతం నిరుద్యోగులంతా తీవ్ర నిరాశలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు మసర్తి రాజిరెడ్డి, షేక్ ఆలీ, న్యాతరి మల్లవ్వ, ముడసల నర్సవ్వ, వెంకయ్య, రాజన్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తూము తెరిపించాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతులు

పెగడపల్లి: మండలంలోని ఎల్లాపూర్ శివారులోని ఎస్సారెస్పీ డీ83 డిస్ట్రిబ్యూటరీ కాలువ తూమును తెరిపించాలని కోరుతూ రైతులు తహసీల్దార్ లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఇక్కడ కాలువ కింద ఉన్న ఆయకట్టుకు నీటిని అందించేందుకు చాలా గతంలో ప్రభుత్వ నిధులతో తూము నిర్మించారని తెలిపారు. తూమును ఇటీవల ఎస్సారెస్పీ అధికారులు పూడ్చివేసి నీల్లు రాకుండా చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తూము పూడ్చివేతతో ఎల్లాపూర్, ల్యాగలమర్రి, దీకొండ, రాజరాంపల్లి, ధర్మారం మండలాల రైతుల పంట పొలాలకు నీటి సౌకర్యం లేక బీడుగా ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తూమును తెరిపించి తమను ఆదుకోవాలని కోరుతూ ఆయాగ్రామాల రైతులు వినతిపత్రం అందజేశారు.

యువత సామాజిక సేవ అలవర్చుకోవాలి

గొల్లపల్లి: యువత సామాజిక సేవను అలవర్చుకోవాలని ఎస్సై శంకర్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో శంకర్‌నాయక్ యువతతో మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల అదుపులో యువత పోలీసులకు సహకారం అందించాలని కోరారు. దొంగతనాలను నివారించడంలో యువత గ్రామాల్లో అప్రమత్తమై ఉండాలన్నారు. అనంతరం బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేశ్, టీఆర్‌ఎస్వీ నాయకుడు పాదం తిరుపతి ఎస్సైని సన్మానించారు.

వెండితెర



హలో:
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీప: శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00
ఎంసీప: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీప:నటరాజ్ (జగిత్యాల – 221263) 11.00, 2.00, 6.00, 9.00 .

ఆలయంలో కుజదోష నివారణ పూజలు



ధర్మపురి : ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలోని యాగశాలలో మంగళవారం కుజుదోష నివారణకు పూజలు నిర్వహించారు. దేవస్థానం ఈవో సుప్రియ ఆధ్వర్యంలో యజ్ఞాచార్యులు కందాలై పురుషోత్తమాచార్యుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు జరిపారు. కుటుంబ కలహాలు, వివాహం కాని యువతీ, యువకులు, కోర్టు వివాదములు తదితర సమస్యలతో ఉన్న వారు పూజలు జరిపిస్తే మంచి ఫలితాలుంటాయని తెలిపారు.

నూతన సంవత్సర వేడుకలు



పెగడపల్లి: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయని పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.

ప్రమాదాలు జరుగుతున్నా పట్టింపేది?

బుగ్గారం: గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ ప్రమాదాలు జరిగి అనేక పశువులు, కొన్ని సంఘటనల్లో గ్రామస్తులు ప్రాణాలు కోల్పోతున్నా పరిస్థితిలో మార్పు రావడం లేదు. విద్యుత్ శాఖలో మెరుగైన సేవల కోసం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ రెనొవేషన్(డీఎన్ఆర్) కార్యక్రమం ద్వారా నూతన స్తంభాల ఏర్పాటు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగల మార్పు తదితర అనేక పనులు త్వరలో జరుగుతాయని అధికారులు ప్రకటిస్తున్నప్పటికీ ఇంత వరకూ ఎలాంటి పురోగతి కనిపించిన దాఖలాలైతే లేవు. బుగ్గారం మండల కేంద్రంలోని శివారులో అక్కల నారాయణ ఇంటి సమీపంలో విద్యుత్ తీగలు చేతికందే ఎత్తులో వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. ఎడ్లబండ్లపై వెళ్లేప్పుడు తగిలే విధంగా ఉన్నాయని స్థానిక రైతులు చెబుతున్నారు. వెల్గొండ నుంచి గోపులాపూర్ వెళ్లే మార్గంలో గూండ్లపల్లె సమీపంలో కూడా రోడ్డుకు ఒకవైపుగా గల విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో వేలాడుతున్నాయి. వైర్ల కిందనే అనేక నేరేడు చెట్లు ఉన్నాయి. చిన్నపిల్లలు తరచుగా వాటికోసం ఇదే ప్రాంతంలో తిరుగుతుంటారు. కర్రలతో వాటిని కొట్టుకొని తీసుకునేప్పుడు ప్రమాదం జరిగే అవకాశాలున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగక ముందే అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



బుగ్గారం గ్రామశివారులో వేలాడుతున్న కరెంట్ తీగలు

ఎస్సారెస్పీ నీటితో చెరువులు నింపాలి

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్‌రెడ్డి

ధర్మపురి : ఎస్సారెస్పీ నీటితో చెరువులు, కుంటలు నింపాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం భాస్కర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ధర్మపురిలోని ఆర్ అండ్‌బీ వసతి గృహంలో మంగళవారం పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సారెస్పీ నీటితో చెరువులు కుంటలు నింపి రైతులకు నీరందిస్తామని చెప్పిన ప్రభుత్వం మాటల్లో చూపించలేకపోతోందని విమర్శించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎస్సారెస్పీ ద్వారా నీరు నింపిన పాపాన పోలేదన్నారు. చెరువుల్లోకి నీరు వెళ్లాలంటే ముందుగా మెయిన్ కెనాల్, డిస్ట్రిబ్యూటర్ కాలువల్లో చెత్తాచెదారం లేకుండా ఉండాలని ముందుగా వాటిని తొలగిస్తే చెరువులు, కుంటలతోపాటు రైతుల చివరి భూముల వరకు నీరు చేరుతుందన్నారు. నియోజకవర్గంలోని ఏ మండలంలోని కాలువలు చూసినా అడవిని తలపిస్తున్నాయన్నారు. ఖరీఫ్ సీజన్లో వేసిన సన్నరకానికి దోమపోటు వచ్చి నియోజకవర్గంలో వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని నష్టం జరిగిన ప్రతీ రైతుకు ఎకరాన రూ.20 వేల పరిహారం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి జాడి బాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఎండి సలీం, నాయకులు జి.నర్సయ్య, ఉపారపు రాజనర్సు, రమణారెడ్డి, సత్యనారాయణ, బండారు తిరుపతిరెడ్డి, కిషన్, లచ్చన్న, సమ్మయ్య తదితరులున్నారు.

కొనసాగుతున్న వసతిగృహం నిర్మాణ పనులు

పెగడపల్లి: మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ స్కూల్లో నిర్మిస్తున్న బాలికల వసతి గృహం నిర్మాణ పనులు ఏళ్ల తరబడి నిర్మాణ దశలోనే మగ్గుతున్నాయి. ఈ పాఠశాలలో బాలికల వసతి గృహం నిర్మించేందుకు ప్రభుత్వం మూడేళ్లక్రితం రూ.128.81 లక్షలు మంజూరు చేసి టెండర్లు నిర్వహించింది. టెండర్ పొందిన కాంట్రాక్టర్ పనులు చేయకుండా మరొకరికి అప్పగించాడు. పనులు చేస్తున్న సబ్ కాంట్రాక్టర్ 2016 ఫిబ్రవరిలో పనులు ప్రారంభించి వదిలేశాడు. రెండేళ్లు కావస్తున్నా పనుల్లో పురోగతి లేకుండా పోతుంది. అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదు. ప్రస్తుతం వసతి గృహం లేకపోవడంతో నిత్యం బాలికలు వివిధగ్రామాల నుంచి రాకపోకలు సాగించడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అధికారులు ప్రత్యేక చొరవ చూపి త్వరగా పనులు పూర్తిచేసి హాస్టల్ సౌకర్యం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు కోరుతున్నారు.



పెగడపల్లి మోడల్ స్కూల్లో కొనసాగుతున్న బాలికల వసతి గృహం నిర్మాణ పనులు

కలుషితమవుతున్న తాగునీరు


బుగ్గారం: వెల్గొండ అనుబంధ గ్రామం గూండ్లపల్లెకు తాగునీటిని అందించడానికి ఊరికి కొద్దిదూరంలోని బోలి చెరువులో మంచినీటి బావిని తవ్వి దాని నుంచి గ్రామానికి సమీపంలో గల ట్యాంకుకు పైపులైన్ అనుసంధానం చేశారు. గ్రామానికి కొద్దిదూరంలో పైపులైన్ పగిలి నీరంతా లీకవుతుంది. అదేప్రాంతంలో కొంతమంది బహిర్భూమికి వెళ్తుండడంతో నీరంతా కలుషితమై తిరిగి అదే పైపులైన్‌లోకి చేరుతుంది. దీంతో ఆ నీటిని తాగిన ప్రజలకు అంటువ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది. అధికారులు స్పందించి వెంటనే పగిలిన పైపులైన్‌కు మరమ్మతు చేసి నీరు కలుషితం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



లీకేజీ అవుతున్న పైపులైన్

Zone Guide

నేడు మండల సమావేశం



ధర్మపురి : ధర్మపురి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఎంపీడీవో శశికళ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధశాఖల అధికారులు హాజరు కానున్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాల అమలు తీరు, గ్రామాలాభివృద్ధిపై ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

మాల సంఘం కార్యవర్గం

గొల్లపల్లి: మండలంలో చిల్వాకోడూర్ మాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నికలు మంగళవారం జరిగాయి. సంఘం అధ్యక్షుడిగా కూన లక్ష్మీరాజం, ఉపాధ్యక్షులుగా జక్కుల లక్ష్మీరాజం, కార్యదర్శిగా మండల తిరుపతి, కోశాధికారిగా కూన రాజేందర్ ఎన్నికయ్యారు.

ఉనికి కోసమే బీజేపీ పాట్లు

గొల్లపల్లి(వెల్గటూర్): రానున్న ఎన్నికల్లో ఉనికికోసమే బీజేపీ నాయకులు పాట్లు పడుతున్నారే తప్పా రైతుల ప్రయోజనాల కోసం కాదని వెల్గటూర్ టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాగల సత్యం అన్నారు. మండలంలోని పొలాలకు నీరందడం లేదని బీజేపీ నాయకులు ధర్నా చేసిన నేపథ్యంలో స్థానిక టీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో సమావేశమై మాట్లాడారు. ఈ ప్రాంత అభివద్ధికి కొప్పుల ఈశ్వర్ ఎంతో చేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల కరెంట్‌ను ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. చీఫ్‌విప్‌పై విమర్శలు మానుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామన్నారు. కార్యక్రమంలో కోడి గంగయ్య, మల్లేశ్, వెంకటేశ్, జగన్, తిరుపతి, కవిత, రాజు, విష్ణు, స్థానిక టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



త్రివేణి
అంశం : స్వశక్తి సంఘాలు
ఐకేపీ ఏపీఎం, గొల్లపల్లి



గొల్లపల్లి:

ప్రశ్న: మండలంలోని 26 గ్రామాల్లో ఎన్ని స్వశక్తి సంఘాలున్నాయి?

జవాబు: 960 సంఘాలు ఉన్నాయి.

ప్రశ్న: ఎన్ని సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రుణాలు ఇప్పించారు. రికవరీ ఎలా ఉంది?

జవాబు: 916 సంఘాలకు రూ.1.4 కోట్లు బ్యాంక్ లింకేజీ కింద ఇప్పించాం. 98.5 రికవరి ఉంది.

ప్రశ్న: స్త్రీనిధి సహకార సంఘం ద్వారా ఎన్ని సంఘాలకు రుణాలు ఇచ్చారు. మైక్రోరుణ ప్రణాళిక కింద ఎన్ని సంఘాలు అప్పులు ఇచ్చారు?

జవాబు: స్త్రీనిధి కింద రూ.45.50 లక్షలు ఇచ్చాం. మైక్రో కింద రూ.10 లక్షలు ఇచ్చాం.

ప్రశ్న: మండలంలో ఎన్ని వీవో సంఘాలున్నాయి. వాటి నిర్వహణ ఎలా ఉంది?

జవాబు: 44 వీవో సంఘాలున్నాయి. ప్రతీనెలా సీఏలు సంఘాల సమావేశాలు ఆర్థికలావాదేవీలపై నిర్వహిస్తారు.

ప్రశ్న: స్వశక్తి సంఘాల్లోని మహిళా కుటుంబాల పిల్లలకు ఉపకార వేతనాలు అందుతున్నాయా? గత సంవత్సరం ఇప్పించారా?

జవాబు: సంఘాల్లోని ఆయా కుటుంబాల పిల్లలకు 9 నుంచి ఇంటర్ వరకు ఉపకార వేతనాలు అందిస్తున్నాం.





కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారిలో రోడ్డు మధ్యలో ఉన్న గుంత ప్రమాదకరంగా ఉంది. విద్యార్థులు పాఠశాలకు వెళ్లేటప్పుడు ప్రమాదవశాత్తు అందులో పడే అవకాశం ఉంది. అధికారులు స్పందించి గుంతను పూడ్చాలి. – అప్సర్, వెంకటాపూర్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440061630, 9848499500

న్యూస్ బాక్స్

పాఠశాలకు టేబుళ్లు వితరణ

కథలాపూర్: మండలం తుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గల్ఫ్‌కు జీవనోపాధికి వెళ్లిన వారు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి 18 టేబుళ్లను మంగళవారం అందించారు. మొత్తం రూ.55 వేలు వెచ్చించి టేబుళ్లను కొనుగోలు చేశారు. పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించడంపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగభూమయ్య, హెచ్‌ఎం రమణారెడ్డి, ఉపాధ్యాయులు రాజేశ్, మంగ, పంచాక్షరి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రైవేట్ ఆస్పత్రుల బంద్

మెట్‌పల్లి: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలో మంగళవారం ప్రైవేట్ ఆస్పత్రులను మూసివేశారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. కొత్త బిల్లుతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని, ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకుని దీనిని రద్దు చేయాలని అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి జాకబ్ కిరణ్ కోరారు.

నీటి సమస్య తీర్చాలని వినతి

కథలాపూర్: మండలంలోని అంబారిపేటలో పదోవార్డులో నీటికి కటకట ఏర్పడిందని, సమస్య పరిష్కరించాలని ప్రజలు మంగళవారం ఎంపీడీవో మచ్చ గీతకు వినతిపత్రం ఇచ్చారు. వాడలోని బోరుబావి ఎండిపోయిందని.. నీటి సమస్యను తీర్చాలని ప్రజలు ఎంపీడీవోను కోరారు. గ్రామంలో పర్యటించి సమస్య పరిష్కరిస్తానని ఎంపీడీవో గీత హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలి

కోరుట్లరూరల్: జిల్లాకేంద్రంలో మెడికల్ కాలేజి ఏర్పాటు చేయాలని డాక్టర్ రవిశంకర్ అన్నారు. కోరుట్ల మండలం కల్లూరు మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తే రాబోయే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని, విద్యార్థులందరూ ఈ ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: గోదావరి పరివాహక ప్రాంతం ముంపు కింద నిర్వాసితులకు 22 ఏళ్ల క్రితం పునరావాసం కోసం గ్రామ శివారులో ఇచ్చిన భూమి వివాదస్పదమవుతోంది. ఇబ్రహీంపట్నం మండలంలో ఎర్దండి గ్రామంలో 1996లో సర్వే నెంబర్ 104 లో 575 మందికి పట్టాలు ఇచ్చారు. కాని నేడు ఇదే భూమిలో రెవెన్యూ అదికారులు మరొకరికి పట్టా ఇవ్వడంతో అతను భూమిని చదును చేసుకోవడంతో ఈ భూమి వివాదస్పదంగా మారింది.



ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి శివారులో చదును చేసిన భూమి

వివాదం పరిష్కారమయ్యేనా?

❖ 22 ఏళ్ల క్రితం 575 మందికి 24 ఎకరాలు పంపిణీ ❖ అదే భూమిలో మరొకరికి పట్టా ❖ లబ్ధిదారుల ఆందోళన

మండలంలోని ఎర్దండి గ్రామంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి గోదావరిలోకి నీటిని వదిలితే గ్రామ చివరి ఇండ్లు ముంపునకు గురి అవుతాయని భావించిన అప్పటి ప్రభుత్వం 1996లో గ్రామ శివారులో 104 సర్వే నెంబర్‌లో 24 ఎకరాలలో ఒక్కొక్కరికి 180 చదరపు గజాల చొప్పున 575 మందికి అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు పునరావాసం కోసం నిర్వాసితులకు పట్టాలు ఇచ్చారు. కానీ ఇదే భూమిలో మండలంలోని బర్దిపూర్‌కు చెందిన కేతిరెడ్డి సునీల్‌కుమార్‌రెడ్డికి అధికారులు 6 ఎకరాల భూమి పట్టా చేయడంతో అతను ఇటీవల భూమిని చదును చేశాడు. దీంతో పలబ్ధిదారులు ఆందోళనకు దిగారు. రెవెన్యూ అధికారులకు తమ పట్టాలను చూపించి మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అయినప్పటికీ రెవెన్యూ అధికారులు స్పందించకపోవడంతో నవంబర్ 14న గ్రామంలోని అన్ని కులాల సంఘాల ఆధ్వర్యంలో ఇదే భూమిలో పెద్ద ఎత్తున వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపారు.



ఎర్దండిలో పట్టాలు తీసుకున్న లబ్ధిదారులు

బ్యారేజీ నిర్మాణంతో ముంపు

పునరావాసం కోసం భూమి ఇచ్చి పట్టాలు ఇచ్చిన అధికారులు, మా భూమి మాకు దక్కకుండా అన్యాయం చేస్తున్నారని వాపోయారు. సదర్‌మట్ బ్యారేజీ నిర్మాణంతో గోదావరి ఎప్పుడు నిండుగా నీళ్లు ఉండే అవకాశం ఉన్నందున ఎస్సారెస్పీ నుంచి గోదావరిలోకి నీటిని వదిలితే ముంపునకు గురయ్యే అవకాశం ఉందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి మా భూమి మాకు చెందేలా న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

సమస్య పరిష్కరిస్తాం



ఎర్దండి శివారులోని వివాదాస్పద భూమిని పరిష్కరిస్తాం. జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లాను. లబ్ధిదారులకు న్యాయం చేస్తాం. – **సుజాత, తహసీల్దార్**

22 ఏళ్ల కింత పట్టాలు ఇచ్చారు



మా ఇండ్లు ముంపునకు గురి అవుతుండేవి. 1996 లో మాకు ఒక్కొక్కరికి 180 చదరపు గజాల భూమిని ప్రభుత్వం ఇచ్చింది. మా భూమి మాకు చెందేలా చర్యలు తీసుకోవాలి. – **కల్లెడ పోచయ్య,ఎర్దండి**

ఉన్న భూమి పోతే ఎలా?



ప్రభుత్వం ఇచ్చిన భూమే నాకు ఆధారం పునరవాసం కింద భూమి ఇచ్చారు. ఈ భూమిలో ఇళ్లు కట్టుకుందామని అనుకున్నా కాని ఇదే భూమిలో మరొకరికి పట్టా ఇవ్వడంతో కొట్లాట అవుతుంది. – **చిన్నమ్మ, ఎర్దండి.**

టీపీయూఎస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

కథలాపూర్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) రూపొందించిన క్యాలెండర్, డైరీని కథలాపూర్‌లో ఉపాధ్యాయులు మంగళవారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఘనత టీపీయూఎస్ దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీత, ఎంఈవో ఆనందరావు, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మినారాయణ, వెంకటేశ్, జిల్లా బాధ్యులు చంద్రశేఖర్‌రావు, దేశవేని లక్ష్మణ్, ఆకు రాజేందర్, ప్రణయ్, పాల్గొన్నారు.

కోరుట్లటౌన్: పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం బ్రహ్మపిత ఈశ్వరీయ విశ్వ విద్యాలయం 2018 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకురాలు బ్రహ్మకుమారీ రాజేశ్వరి, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లిఖార్జున్, పాత్రికేయులు పాల్గొన్నారు.



వెండితెర



తెలుగు

హలో: సాయికృష్ణ(మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;
ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి: లక్ష్మీ (కోరుట్ల)11.30, 2.30, 6.30, 9.30;
2 కంట్రీస్ : కిన్నెర(కోరుట్ల) 11.30, .30,6.00,9.00;
ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి: లక్ష్మీ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

వైభవంగా గోదాదేవి-రంగనాథుల కల్యాణం

కథలాపూర్: మండలకేంద్రంలో శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం గోదాదేవి-రంగనాథుల కల్యాణం భక్తజన సందడిలో ఘనంగా నిర్వహించారు. అర్చకులు సీత రామాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం జరిపించగా, భక్తులు పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లెడ పావని, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో కుంకుమార్చన

మెట్‌పల్లి: మండలంలోని ఆత్మకూర్ సాయిబాబా ఆలయంలో మంగళవారం పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పాటు పల్లకి సేవా కార్యక్రమాలు జరిపారు. అలాగే కుంకుమార్చన నిర్వహించగా, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలకు హాజరైన భక్తులకు అన్నదానం చేశారు.



కల్యాణానికి హాజరైన భక్తులు

నియామకం

గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా కోట శంకర్

కథలాపూర్: మండలం తక్కళ్లపెల్లిలో గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోట శంకర్, ఉపాధ్యక్షుడిగా బొడ్డు రవి, ప్రధానకార్యదర్శిగా కుర్మ రాజేందర్, కోశాధికారిగా మర్రి సుదర్శన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులను కులసంఘాల ప్రతినిధులు అభినందించారు.

బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల ఫోరం అధ్యక్షుడిగా సాంబారి శంకర్

మల్లాపూర్: బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల ఫోరం మండల అధ్యక్షుడిగా సాంబారి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సమావేశంలో ఫోరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కల్లెడ రాజేష్, కార్యదర్శిగా పోలాస ప్రవీణ్, కొశాధికారిగా శ్రీరాముల శ్రీకాంత్‌లతో పాటు 11మంది సభ్యులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

సమాచారం

విద్యుత్ సమస్యలపై నేడు లోకల్ కోర్టు

కథలాపూర్: మండలకేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు విద్యుత్ సమస్యలపై లోకల్ కోర్టు నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ నీలి శ్రీనివాస్ తెలిపారు. కోరుట్ల, మేడిపెల్లి, కథలాపూర్ మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

5న హుండీ లెక్కింపు

కోరుట్లటౌన్: పట్టణంలోని షిర్డిసాయిబాబా ఆలయంలో ఈ నెల 5న శుక్రవారం రోజున ఆలయ ఈవో ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పోతని భూమయ్య మంగళవారం తెలిపారు. భక్త సమాజం, కమిటీ సభ్యులు హాజరుకావాలని కోరారు.

మూడు నెలల్లో ఇంటింటికీ తాగునీరు

కోరుట్ల: మరో మూడు నెలలో మిషన్ భగీరథ పూర్తి చేసి ఇంటింటికీ మంచినీరు సరఫరా చేయనున్నట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని 15,22వ వార్డులను పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. రెండు వార్డుల్లో పలువురు మహిళలు మంచి నీటి సమస్య తీవ్రంగా ఉందని ఎమ్మెల్యేకు విన్నవించారు. మంచినీరు అందించే ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రెండు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలను పరిశీలించారు. డ్రెయినేజీలు దెబ్బతిన్న చోట్ల వెంటనే బాగు చేయాలని మున్సిపల్ అధికారులకు చెప్పారు. అద్దె ఇళ్లలో ఉండి అవస్థలు పడుతున్నామని పలువురు మహిళలు ఎమ్మెల్యేకు వినతి చేశారు. డబుల్ బెడ్ రూం పథకంలో అర్హులందరికీ ఇళ్లు వస్తాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించి నిర్వహకులను అభినందించారు. వార్డు పర్యటనలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్మన్ శీలం వేణు, వైస్ చైర్మన్ రఫీయోద్దీన్, కమిషనర్ వాణిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి నారాయణరెడ్డి, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు అన్నం అనిల్, నాయకులు పుప్పాల ప్రభాకర్, యాటం చిట్టి, చింతకింది రాము, అన్వర్, వహాబ్, ఫయాం, రియాజ్, కమ్మర్ పాల్గొన్నారు.

మత్స్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

కోరుట్లటౌన్: సమస్యలు పరిష్కరించాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు అర్గుల భూమయ్య, ఎర్రయ్య, ప్రసాద్, సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని చెరువులు, కుంటలు నింపాలని, చేపలు పెంచడం కోసం, భూగర్భజాలలు పెంపుదలకు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: పట్టణంలోని టీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావును మంగళవారం మున్సిపల్ కమిషనర్ అయాజ్, ఉద్యోగులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి, అధికారులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలి

ఇబ్రహీంపట్నం: విద్యార్థులు శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించాలని తహసీల్దార్ సుజాత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గూడ రమేశ్, పాఠశాల ప్రదానోపాధ్యయుడు సుదర్శన్, నాయకులు నేమూరి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



బహుమతులు ఇస్తున్న తహసీల్దార్

2వరోజు జనగణమన

కోరుట్లటౌన్: నిత్యజనగణమన కోరుట్ల పట్టణంలో మంగళవారం ఉదయం 9 గంటలకు నిర్వహించారు. జనవరి 1న ప్రారంభమైన నిత్యజనగణమన రెండో రోజు విజయవంతంగా కొనసాగింది. జాతీయగీతం ఆలాపన మైకుల ద్వారా రాగానే జాతీయ రహదారిపై దుకాణాదారులు, ప్రజలు నిలబడి సెల్యూట్ చేశారు. కార్యక్రమంలో కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు అశోక్, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, బట్టు సునీల్, సంతోష, ప్రభు, అయ్యప్ప ఆలయ గౌరవఅధ్యక్షుడు నారాయణ, సత్యపాల్, పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

కథలాపూర్: గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కథలాపూర్ ఎస్సై జాన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కథలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని ఆయా గ్రామాల ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మజీద్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. గ్రామాల్లో అందరు కలిసిమెలిసి ఉండాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ ఆయా గ్రామాల ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై జాన్‌రెడ్డి

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

కోరుట్లరూరల్: ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీడీవో సంతోష్ కుమార్ అన్నారు. మండలంలోని వెంకటాపూర్‌లో పశువులపాక, ఫారంపాండ్‌ల నిర్మాణాలకు మంగళవారం భూమిపూజ చేశారు. గొల్లకురుమలకు అందించిన సబ్సిడీ గొర్రెలకు షెడ్‌లు, అలాగే పాడిపశువులు ఉన్న రైతులకు పశువుల పాకల నిర్మాణాలకు ప్రభుత్వం వందశాతం సబ్సిడీ ఇస్తుందని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. సర్పంచ్ భూమయ్య, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అల్లూరి వాణిరెడ్డి
అంశం : స్వచ్ఛసర్వేక్షణ్
మున్సిపల్,కమిషనర్,కోరుట్ల



కోరుట్లటౌన్:

ప్రశ్న: స్వచ్ఛ సర్వేక్షణ్ ఎప్పుడు ప్రారంభమైంది?
జవాబు: జనవరి 1న ప్రారంభమైంది.
ప్రశ్న: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఎన్ని నగరాలు పోటీపడ్తున్నాయి?
జవాబు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ దేశంలోని 4041 నగరాలు పోటీ పడ్తున్నాయి.
అందులో కోరుట్ల ఉంది.
ప్రశ్న: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఏఏ భాగాలు పరిశీలన చేస్తారు?
జవాబు: పారిశుద్ధ్యం పనుల తీరు పరిశీలిస్తారు. మరుగుదొడ్లు, తడి,పొడి చెత్త సేకరణ, కోరుట్ల మున్సిపల్ స్వచ్ఛయాప్ ద్వారా సమస్యల పరిష్కారాలు , ప్రజల స్పందన తెలుసుకుంటారు. పెట్రోల్ బంక్‌ల్లో టాయిలెట్స్ పరిశీలిస్తారు.
ప్రశ్న: పరిశీలకులు ఎప్పుడు వస్తారు?
జవాబు: జనవరి 8,9 తేదీలలో కోరుట్లకు స్వచ్ఛ సర్వేక్షన్ పరిశీలించేందుకు కేంద్ర పరిశీలకులు రానున్నారు.
ప్రశ్న: దీనికోసం కోరుట్లలో ఏమేమి చేశారు?
జవాబు: పట్టణంలో డైరెక్టు డ్రెయినేజీలకు ఉన్న 598 టాయిలెట్స్ గుర్తించి, సెప్టిక్ ట్యాంకులు నిర్మించాం. కొత్త టాయిలెట్స్ 1001 నిర్మించాం. పారిశుద్ధ్యం పనులు రాత్రి ఉదయం చేపట్టి, పరిశుభ్రత పాటిస్తున్నాం. మురికి కాలువలు శుభ్రం చేస్తూ, ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తున్నాం.

జమ్మికుంట(హుజూరాబాద్): జమ్మికుంట పట్టణానికి చెందిన పలువురు మహిళలు సేవా కార్యక్రమాలకు సంకల్పించారు. వెంటనే సమావేశమై సంఘంగా ఏర్పడ్డారు. దానికి 'వాసవీ వనిత క్లబ్' గా నామకరణం చేసుకున్నారు. పేదవారికి చేయూతనందిస్తూ... సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పలువురు మన్ననలను పొందుతూ 'వని త'లూ శెభాష్ అనిపించుకుంటున్నారు.

సామాజిక సేవలో వనితలు


వాసవి వనిత క్లబ్ మహిళలు


హరితహారంలో మొక్కలు నాటుతున్న మహిళలు


వికలాంగుడికి వీల్‌చైర్ అందిస్తున్న క్లబ్ సభ్యులు

2012లో ఏర్పాటు...

జమ్మికుంటకు చెందిన రైస్‌మిల్ వ్యాపారి గర్రెపల్లి రాజమౌళి సతీమణి అరుణాదేవికి సామాజిక సేవ చేయాలని ఆలోచన తట్టింది. అనుకున్నదే తడవుగా.. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన మహిళలతో చర్చించింది. వారి నుంచి మంచి స్పందన రావడంతో 2012లో 'వాసవి వనిత క్లబ్'ను ఏర్పాటు చేశారు. 50 మందితో ప్రారంభమైన క్లబ్ అనేక సామాజిక కార్యక్రమాలతో ముందుకు సాగుతోంది. ప్రస్తుతం క్లబ్‌లో 100 మంది సభ్యులు ఉన్నారు.

'సాక్షి' కథనంతో..

జమ్మికుంటకు చెందిన గుగ్గిళ్ల వాణి..శ్రీవాణి అక్కా చెల్లెల్లు. చిన్నతనంలో ఇద్దరూ నరాలకు సంబంధించిన వ్యాధితో మంచాన పడ్డారు. 2013లో వీరి దీనగాథపై 'సాక్షి' కథనం ప్రచురించింది. స్పందించిన వాసవి వనిత క్లబ్ మహిళలు రూ. 5వేల ఆర్థిక సాయం అందించారు. వారిని స్ఫూర్తిగా తీసుకున్న పలువురు ముందుకొచ్చి రూ. 4 లక్షల వరకు సాయం చేశారు. అప్పటి నుంచి ప్రారంభమైన క్లబ్ సామాజిక కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.

వీరు అందించిన సేవలివే...

జమ్మికుంట పట్టణంలో ప్రభుత్వపాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఏటా నోటు బుక్కులు, పెన్నులు అందిస్తున్నారు. మానసిక విద్యార్థులకు బట్టలు, ప్లేట్లు, గ్లాస్‌తో పాటు ఆర్థికంగా ఆదుకుంటున్నారు. పేద కుటుంబాలకు చెందిన యువతుల వివాహాలకు ఆర్థికసాయంతో పాటు పుస్తె, మెట్టలు అందిస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం పట్టణంలోని అయ్యప్ప ఆలయం వద్ద రూ.50వేలతో బస్‌షెల్టర్ ఏర్పాటు చేయించారు. కాన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద రూ. 50 వేలతో ముఖ ద్వారం ఏర్పాటు చేశారు. ఏటా జనవరి 26, ఆగస్టు 15కు పేదలకు చేయూతనందిస్తున్నారు. హరితహారం కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారు. ముగ్గులపోటీలు నిర్వహిస్తూ యువతుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా మందులు అందిస్తున్నారు.

వేసవిలో చలివేంద్రాలు

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో, ఆలయాల్లో వాటర్‌కూలర్లు ఏర్పాటు చేస్తున్నారు. పేదలకు బియ్యం పంపిణీ, ఆలయాల్లో అన్నదానం చేస్తున్నారు. మహిళా, మాతృదినోత్సవం, గాంధీ జయంతికి ఉచితంగా కుట్టుమిషన్లు, వికలాంగులకు వీల్‌చైర్స్, చెవుడు పరికరాలు అందిస్తున్నారు. ఇవే కాకుండా ఏటా లక్షల రూపాయలకు సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. ఇందుకోసం సభ్యులందరూ సమానంగా వెచ్చిస్తుంటారు.

ఎన్నో కార్యక్రమాలు..



క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. నేను అధ్యక్షురాలిగా పనిచేసిన సమయంలో క్రీడాకారులకు సామగ్రి, పేదలకు ఆర్థికసాయం అందించాం. మహిళలంతా కలిసి ఇలా ముందుకు సాగడంలో ఆనందం ఉంటుంది.ఈ అవకాశం మరిచిపోలేనిది.

– ముక్క మాధవి, మాజీ క్లబ్ అధ్యక్షురాలు

సేవ చేయాలనే...



ప్రజాసేవలో మహిళలూ మా వంతు పాత్ర పోషించాలని 2012లో క్లబ్ ఏర్పాటు చేశాం. అప్పటి నుంచి క్లబ్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. పేదలకు సహాయ, సహకారాలు అందిస్తే మనసు తృప్తిగా ఉంటుంది. మహిళలు ఎందులో తీసిపోరు అనేదానికి మా సంస్థ స్ఫూర్తిదాయకం.

– గర్రెపల్లి అరుణదేవి, క్లబ్ డెప్యూటీ గవర్నర్, జమ్మికుంట

సేవలోనే సంతోషం




ఏడాదికాలంగా క్లబ్‌అధ్యక్షురాలిగా సేవాకార్యక్రమాలు అందిస్తున్నా. పేదలకు, అభాగ్యులకు, ఆపదలో ఉన్నవారికి సేవ చేయడంలో కలిగే ఆనందం అంతాఇంతా కాదు. చేయూతనందుకుంటున్న వారి కళ్లల్లో కన్పించే ఆనందాన్ని చూస్తుంటే మరింత సేవ చేయాలనే ఆలోచన ఉంటుంది.

– గౌరిశెట్టి అపర్ణ, క్లబ్‌అధ్యక్షురాలు, జమ్మికుంట


సిరిసిల్లలో స్త్రీనిధి బ్యాంకు సభ్యులు

మహిళా స్ఫూర్తి..


మహిళ

చైతన్య కీర్తి

- ఆర్థిక స్వావలంబనలో సిరిసిల్ల మహిళలు ప్రథమం
- మహిళా సంఘాలకు దక్కిన 'స్త్రీనిధి' అవార్డు
- సమాజ సేవలో జమ్మికుంట వనితలు
- ఆరేళ్లుగా స్ఫూర్తిదాయక కార్యక్రమాలు

'ఆమె' ఆర్థికస్వావలంబన దిశగా అడుగులు వేస్తోంది. ఇంటాయనపై ఆధారపడకుండా ఇంటిబండిని నడపడానికి తన వంతు సాయం అందిస్తోంది. రాజన్న సిరిసిల్లలోని మహిళలు సంఘాలుగా ఏర్పడి 'స్త్రీనిధి' ద్వారా రుణాలు పొంది, వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థిక సాధికారత సాధించారు. రెండేళ్లలో సుమారు రూ.12కోట్లకు పైగా లక్ష్యానికి మించి రుణాలు పొంది.. 99.8శాతం రికవరీ నమోదు చేశారు. రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచి స్త్రీనిధి అవార్డు సొంతం చేసుకున్నారు. జమ్మికుంటకు చెందిన పలువురు మహిళలు పేదలకు చేయూత నివ్వాలని సంకల్పించారు. సంఘంగా ఏర్పడి పలు సేవా కార్యక్రమాల్లో 'మేముసైతం' అంటూ ముందుకొస్తున్నారు. ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్థికంగా బలపడుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళలు.. సేవా ధృక్పథంతో ముందుకెళ్తున్న జమ్మికుంట మహిళామణులపై కథనం...

స్వశక్తి చాటారు..

సిరిసిల్లటౌన్: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మహిళా సంఘాల్లో ఆర్థిక చైతన్యం వచ్చింది. రుణాలు తీసుకోవడమే కాదు.. వాటిని సకాలంలో, సక్రమంగా తీర్చడంలోనూ ఆదర్శంగా నిలిచాయి. తీసుకున్న సొమ్మును సద్వినియోగం చేసుకుని ఆర్థిక సాధికారత సాధించాయి. 'స్త్రీనిధి' ద్వారా గత రెండేళ్లలో సుమారు రూ.12కోట్లకు పైగా లక్ష్యానికి మించి రుణాలు పొందాయి. 99.8శాతం రికవరీ నమోదు చేశాయి. దీంతో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించాయి. స్త్రీనిధి అవార్డు సొంతం చేసుకున్నాయి.

ఆర్థికాభివృద్ధికి 'స్త్రీనిధి'..

రుణాలు పొందిన మహిళా గ్రూపుల్లోని సభ్యుల వాటాధనంతో వారి వ్యక్తిగత అవసరాలు, వ్యాపారాభివృద్ధి, సామాజిక అవసరాల నిమిత్తం నాలుగేళ్ల క్రితం ప్రభుత్వం స్త్రీనిధి బ్యాంకు ఏర్పాటు చేసింది. పట్టణ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలు(మెప్మా,సెర్ప్) ఆధ్వర్యంలో బ్యాంకు ద్వారా ఏడాదికి 12.5శాతం వడ్డీతో రూ.25వేల వరకు రుణం ఇస్తున్నారు. ఒక్కో సంఘంలోని ఆరుగురు సభ్యులకు వీటిని అందజేశారు.

'స్త్రీనిధి' ద్వారా ప్రయోజనాలు..

స్త్రీనిధి రుణం పొందడానికి మహిళలు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. స్వశక్తి గ్రూపు సభ్యురాలై ఉండి..ఆన్‌లైన్ ద్వారా రుణానికి దరఖాస్తు చేసుకోవాలి. బ్యాంకర్లు ఆర్జీని విచారించి కేవలం 48గంటల్లోనే దరఖాస్తుదారుల బ్యాంకు అకౌంట్లో సొమ్ము జమచేస్తారు. అంతేకాదు.. రుణం పొందిన వారి పేరిట ప్రభుత్వం రూ.200 బీమా పథకం అమలు చేస్తోంది. తద్వారా రుణగ్రహీతలు ప్రీమియం చెల్లించకముందే.. అకాల మరణం పొందితే మిగతా సొమ్ము మాఫీ అవుతుంది. రుణ మొత్తాన్ని వ్యాపారాభివృద్ధికే కాకుండా పిల్లల చదువులు, కుటుంబసభ్యుల ఆరోగ్యం, ఇతర సామాజిక అవసరాలకూ వినియోగించొచ్చు.

స్త్రీనిధి బ్యాంకులో సమాఖ్యలు	562
సిరిసిల్ల పట్టణ సమాఖ్యలు	75
స్వశక్తి సంఘాల సభ్యులు	18,000

వడ్డీలేని రుణం తరహాలోనే..

సభ్యులు తీసుకున్న రూ.25 వేల రుణ మొత్తానికి ఏడాదికి 12.5శాతం వడ్డీ కట్టినా.. వాటి నుంచి 1.5 శాతం ఏడాదికోసారి బ్యాంకు సభ్యులకు డివిడెండ్ చెల్లిస్తుంది. మిగతా వడ్డీ మొత్తాన్ని సభ్యుల పేరిట బ్యాంకు ఖాతాలో నిర్ణీత గడువు ప్రకారం జమచేస్తుంది. రెండేళ్లపాటు కిస్తీలు చెల్లించే వరకు సభ్యులకు బీమా షరతులు వర్తిస్తాయి. పట్టణంలో 75 సమాఖ్యలుండగా ఇందులో 18వేల మంది సభ్యులు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇందులో 40శాతం మంది మహిళలు స్త్రీనిధి రుణాలు పొందారు. రెండేళ్లుగా 99.8 శాతం రికవరీ నమోదు చేస్తున్నారు. దీంతో గత డిసెంబర్ 29న హైదరాబాద్‌లో పంచాయతీరాజ్ మంత్రి జూపెల్లి కృష్ణారావు, మెప్మా ఎండీ శ్రీదేవి ద్వారా మెప్మా పీడీ కేవీ రమణాచారి, ఏడీఎంసీలత, టీఎంసీ రాజమణి, ఆర్‌ఎంటీవీ రవికుమార్ అవార్డును అందుకున్నారు.

స్త్రీనిధి రుణాల లక్ష్యం(రూ.కోట్లలో)

ఏడాది	లక్ష్యం	ఇచ్చింది
2016-17	4.26	5.78
2017-18	10	6.13
రెండేళ్లుగా రికవరీ శాతం	99.8	

రెండుసార్లు రుణం తీసుకున్న



రెండేళ్ల క్రితం మా ఆయనతో కలిసి మెడికల్ ఏజెన్సీ ప్రారంభించాం. స్వశక్తి సంఘం నుంచి రుణం తీసుకున్నం. ఆ తర్వాత స్త్రీనిధి ద్వారా రెండుసార్లు రూ.25 వేలు చొప్పున రుణం పొందినం. ప్రతినెలా 20వ తారీఖున కిస్తీ చెల్లిస్తున్నం.

– వెంగళ ఉమ, మెడికల్ ఏజెన్సీ, సిరిసిల్ల

తెలంగాణలోనే 'స్త్రీనిధి'



స్త్రీనిధి బ్యాంకు కేవలం తెలంగాణలోనే ఉంది. స్వశక్తి సంఘాల సభ్యులకు ఆర్థిక చేయూతతో పాటు సామాజిక అవసరాలు తీర్చేందుకు ఈబ్యాంకు దోహదం చేస్తుంది. మన జిల్లా మహిళలు రుణాలు తీసుకోవడం, చెల్లించడంలో రికార్డు నెలకొల్పడం అభినందనీయం. మహిళలు ఇలా ముందుకెళుతూ ఇతర రాష్ట్రాల వారికి ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నా.

– కేవీ రమణాచారి, మెప్మా పీడీ, సిరిసిల్ల

ఐదుదశల్లో అవార్డులు



స్త్రీనిధి అవార్డులను ఐదుదశల్లో గెలుచుకున్నాం. రుణగ్రహీతలు సక్రమంగా కిస్తీలు చెల్లించడమే కాకుండా వాటిని సద్వినియోగం చేసుకోవడం సంతోషదాయకం. జిల్లానుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడం అదే ప్రోత్సాహంతో ఉత్సాహంగా ముందుకు సాగడం అవార్డుకు సహాయ పడింది.

– నాగుల సుమలత, ఏడీఎంసీ


స్త్రీనిధి అవార్డు తీసుకుంటున్న మెప్మా పీడి కే.వి.రమణాచారి, సిబ్బంది


మెడికల్ ఏజెన్సీ నిర్వహిస్తున్న ఉమ

